Reg. No. 1118.
315421
Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా
Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. ★ ANDHRA PATRIKA, MADRAS, THURSDAY, 16-7-42 ★ No. 105

బాగూచార్, మిల్లరోవోలను రష్యనులు ఖాళీచేసిరి

వరోనెజ్‌కై మహా భీకరసంగ్రామము

నిరుపమానమగు పట్టుదలతో రష్యాసైనికులు నగరమును రక్షించుచున్నారు

నగరమును చుట్టుముట్టు ప్రయత్నములు భగ్నమైనవి

బొగూచార్ మిల్లరోవోల ఖాళీ

మాస్కో, జూలై 16:—

బుధవారమునాడు అర్ధరాత్రి సమయమున సోవియటు అధికారులు క్రింది ప్రకటన గావించిరి:—

జూలై 15 తేదీన మనసైనికులు, వరోనెజ్ ప్రాంతమున శత్రువుతో ఘోరముగా పోరాడిరి. ఘోరముగా యుద్ధము చేసినమీదట, మనసైనికులు బొగూచార్, మిల్లరోవోలను ఖాళీచేసిరి. ఇతర ప్రదేశములలో యెక్కువమార్పులు లేవు.

మాస్కో, జూలై 15:—

రష్యా యుద్ధముపిషయమై రూటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:-

వరోనెజ్ నగరమునకై జరుగుచున్న యుద్ధము నిన్న (మంగళవారము) అత్యంత భయంకరాకారము దాల్చెను. సోవియటు సైనికులు అమానుషమగు పట్టుదలతో నగరమును రక్షించుచున్నారు. డాన్ నది పశ్చిమ తీరమునుండి విస్తారముగా శత్రుటాంకులు పదాతిదళములు వచ్చుచున్నను నదురు బెదురులేకుండ సోవియటు సైనికులు వానినెదుర్కొనుచున్నారు. జర్మను టాంకుదళములు నగర పరిసరప్రదేశములయందలి సోవియటు రక్షణశ్రేణులను భేదించుచున్నవి. 'టామీతుపాకులు' ధరించిన జర్మను యోధులు నగర పరిసరములలోని కొక్కరొక్కరే చొచ్చుకొని వచ్చుచున్నారు. ఆకాశగోడుగులమీదుగా దిగిన జర్మను సైనికులు తాముదిగిన ప్రదేశములలో బలపడి మనమీదికి రాబ్రయత్నించుచున్నారు. ఈ ప్రయత్నములతోబాటు పార్శ్వము నుండి దాడిచేసి వరోనెజ్ నగరమును చుట్టుముట్టుటకు జర్మనులు ప్రయత్నించుచున్నారు. ఉత్తరమునుండియు, దక్షిణమునుండియు నగరమును చుట్టుముట్టు ప్రయత్నములను రెంటిని నిన్న జర్మనులు గావించిరి. కాని రష్యాసైనికులీరెండు ప్రయత్నములను భగ్నముగా వించిరి. దక్షిణపార్శ్వమున జరిగినదాడిలో, సోవియటుసైనికులు జర్మనులను డాన్ నదివద్దకు నెట్టివేసిరి.

నాజీలకు విశేషనష్టము

బుధవారము మధ్యాహ్నము సోవియటు అధికారులీ క్రింది ప్రకటన గావించిరి:—

వరోనెజ్ ప్రాంతమున దాడులు గావించుచున్న జర్మనుదళములకు విపరీతనష్టము కలుగుచున్నది. ఒక ప్రదేశమున రష్యాసైనికులు నాజీలను వెనుకకు పారదోలి తిరుగుదాడి గావించిరి. కొన్ని గంటలపాటు జరిగిన ఘోర యుద్ధములో 11 టాంకులను, వందలకొలది ఆఫీసర్లను, సామాన్య సైనికులను గోల్పోయినమీదట జర్మనులు వెనుకకు వెళ్లిపోవలసినవారైరి.

బొగూచార్ దక్షిణమున సోవియటు సైనికులు, దాడులు గావించుచున్న నాజీ సైన్యములతో ఘోరముగా పోరాడుచున్నారు.

లెనిన్‌గ్రాడు రంగములో నొక ప్రదేశమున, మూడురోజుల పోరాటములో జర్మనులలో 400 మందికంటె హెచ్చుసైనికులు మరణించిరి.

దక్షిణభాగమున జర్మనుల 19వ తేలికటాంకుల డివిజను బ్రిటిషు ఫిరంగులున్న స్థానములో చిక్కుకొని విశేష నష్టమునకు లోనయ్యెను.

జర్మనుల క్రొత్తఎత్తు

రాయిటరు ప్రత్యేక విలేఖరి ఇట్లు వ్రాయుచున్నాడు:—

(1) ఉత్తరభాగమున బ్రిటిషువారు క్రొత్తగా ఆక్రమించిన స్థలములను తిరిగి పట్టుకొని అలామీనును చేరుకొనుటకు శత్రువులను మాంసపాలి ప్రయత్నము ప్రారంభించిన. జర్మను లిచ్చటికి చాలా టాంకులను పంపి ఇటాలియను సైనికులకు సహాయము చేయుచున్నారు. బ్రిటిషువారిచ్చట స్థిరపడుచో జర్మనులకు అపాయము వాటిల్లునని గోముల తలంచిరి. ఈక్రొత్తి జర్మను సంగంధిమును బ్రిటిషువారింతవరకు నిలువరింపగలిగిరి."

వాల్గాచేరుట జర్మనుల ఉద్దేశ్యము

లండను, జూలై 16:—

రూటరు మిలిటరీ విలేఖరి ఇట్లు వ్రాయుచున్నాడు:—

వాల్గానది చేరుట జర్మనుల ప్రధానోద్దేశ్యమని లండనులో తలచుచున్నారు. ఈ ఉద్దేశ్యము నెరవేరుచో దక్షిణమున పోరాడుచున్న సోవియటు సైన్యములకును, ఉత్తరమున పోరుచున్న సోవియటు సైన్యములకును సంబంధము లేకుండ బోవును. స్టాలిన్‌గ్రాడ్ నైరుతిమీదుగాను, వాల్గాలో నావలమీదుగాను ఒక దూరపుమార్గముకూడ కలదు. అవసరము కలుగుచో రష్యావారి మార్గమును పయోగించుకొనవచ్చును. వాల్గా రేవులో ప్రజలకు కావలసిన సప్లయిలు యెక్కించుటకు దించుటకు మంచి యేర్పాటులున్నవి. కాని సైన్యములకు కావలసిన సామగ్రి యెక్కించుటకు దించుటకు యెట్టి సౌకర్యములు కలవో తెలుపు నమ్మకమైనవార్త లిక్కడి లండను చేరలేదు.

డాన్ నది యుద్ధములో 80 జర్మనుడివిజనులు పాల్గొనుచున్నవి

మాస్కో, జూలై 16:—

డాన్ నది పరిసరములలో 150 మైళ్ల రంగమునందు జరుగుచున్న యుద్ధములో మోటారుదళములు, ఇతర పదాతిదళములు కలిసి 80 జర్మను డివిజనులు, 4 వేలటాంకులు 3 వేల విమానములు పాల్గొనుచున్నట్లు అంచనా వేయబడినది. జర్మనుల ఒత్తిడి యిప్పుడు విస్తారముగాకల వరోనెజ్ ప్రాంతమునను, బగూచార్ దక్షిణమునను సోవియటు సేనకంటె జర్మనుల సేన చాల యెక్కువగా నున్నది. ముఖ్యమైన ఉత్తర దక్షిణ రైల్వే కీలుపై పులయిప్పుడు శత్రువు తిష్ఠవేసుకొనియున్నాడు. సోవియటుసైన్యములకు వెనుకటట్టుగా కలదేశములో రైల్వేలుచాలతక్కువగానున్నవి. ఈ కారణముచేత, రష్యావారు సైనికులను

(2-వ పేజీ చూడుడు)

విమానదాడి అనంతరం

లండనులో విమానదాడి అనంతరం వీధులను శుభ్రపరచుచున్న ఒక యువతి

అలామీన్ ప్రాంతమున బ్రిటిష్ పురోగమనం

ఉత్తరభాగమున మరల జర్మను సంరంభము

ప్రచండమైన బ్రిటిషు విమానదాడులు

కైరో, జూలై 16:—

అలామీన్ ప్రాంతమధ్యభాగమున మంగళవారమురాత్రి బ్రిటిషువారు సంరంభించి పురోగమనము సాగించి చాలామంది శత్రుసైనికులను ఖైదీలుగా పట్టుకొనిరి.

మంగళవారంరాత్రి అలామీన్ ప్రాంత ఉత్తరభాగమున అలామీనును చేరుకొనుటకు శత్రువు మరల ప్రయత్నము చేసెను. కాని ఇంతవరకు సఫలము కాలేదు. ఇది జర్మనులు చేయుచున్న మూడవ ప్రయత్నము.

బ్రిటిషు ప్రకటన

కైరో, జూలై 15:—

బుధవారము మధ్యాహ్నము వెలువడిన బ్రిటిషు ప్రకటనలో ఇట్లుకలదు:-

"యుద్ధరంగముయొక్క ఉత్తరభాగమున మంగళవారము సాయంత్రమువరకు శత్రు సంరంభము కనుపించలేదు కాని మంగళవారము సాయంత్రము శత్రుటాంకులు కాల్బలముల సహాయముతో తెలెలెయిసా ప్రదేశముపై దాడిజరిపెను. పోరాటము రాత్రికూడ కొనసాగెను.

మధ్యభాగములోను దక్షిణభాగములోను కొద్దిపాటి గస్తీసైనికదళములు తెగబడుట తప్ప వేరేపెద్ద యుద్ధమేమియు జరుగలేదు."

అలామీన్‌పై దాడి వ్యర్థమైనది

సోమవారం మధ్యాహ్నపు యుద్ధమును గురించి రాయిటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు క్రింద వివరములను బయటపెట్టుచున్నాడు:-

"యుద్ధరంగ ఉత్తరభాగమున తెలెలెయిసాలోనున్న ఆస్ట్రేలియను సేనమీదను, తెలెలెయిసాకు నైమైళ్ల దూరమునున్న అలామీన్‌లోని దక్షిణాఫ్రికా సేనమీదను, జర్మను ల 21 వ బాంకులడివిజను, లోలోనున్న సైనికుల సహాయముతో గణనీయముగాను అనేక ఫిరంగులను అగ్రమున నిడుకొని తీవ్రముగా విజృంభించు మూడవదాని దక్షిణాఫ్రికా ఆస్ట్రేలియా సైనికుల ఫిరంగులున్న భాగరక్షణ ఘోరనజాలక విశేషముతో వెనుకకు మరలెను. అలామీనుకు రక్షణగా నట్టునాటిన మందుగుండు పరుపులను జర్మను లు దాటుటలు కలేదు. జర్మను లు ఇటాలియనులు చాలా మంది మరణించిరి.

దక్షిణభాగమున శత్రుదాడులు

ఉత్తరభాగమున తెలెలెయిసాఅలామీనులమీదకు జరిపిన దాడులవలనే జర్మనులు దక్షిణభాగమునవున్న బ్రిటిషు రేఖలు ఉత్తరమునకు రాకుండ వాటికి పనికల్పించుటకై దక్షిణమునగూడా దాడులు ప్రారంభించిరి. కిటిలో ముఖ్యముగా పాల్గొనినది, జర్మనుల 19వ తేలిక టాంకులడివిజను. జర్మనుల ఆటలు ఇక్కడను కొనసాగలేదు.

మధ్యభాగమున బ్రిటిషువిజృంభణము

కైరో, జూలై 16:—

యుద్ధరంగముయొక్క మధ్యభాగమున (అనగా అలామీన్ ప్రాంత మధ్యభాగమున) మంగళవారం రాత్రి బ్రిటిషువారు ప్రస్తుతము పరిమితమగు బలముతో యుద్ధము బయలుదేరదేసిరి. బుధవారంకూడా యుద్ధము కొనసాగెను. ఇంతవరకు బ్రిటిషువారిదే పైచేయిగా నున్నది. చాలామంది శత్రుసైనికులు ఖైదీలుగా పట్టబడిరి.

యుద్ధరంగములో అలామీన్ ప్రాంత ఉత్తర దక్షిణ భాగములందచ్చట బ్రిటిషువారొక్క అడుగైనను వెనుకకు వేయక మధ్యభాగమున శత్రువును తరుమగొట్టుటకై ఈవిధముగా ప్రయత్నము ప్రారంభించుట చాలా ఆశాజనకమైన పరిస్థితి యనుటకు సందేహములేదు.

బ్రిటనులోకన్న ఎక్కువగా బ్రిటిషువిమాన సంరంభం

లండను, జూలై 15:—

నిన్న జర్మను విమానములు లండనుపై మరల దాడిచేసిన సందర్భములో బ్రిటిషు విమానములు గణనీయ ప్రతాపమైనవి. ఈ దాడులలో శత్రువునీలను చీల్చి దండాడుచు బ్రిటిషు విమానములిప్పుడు చేయుచున్న తీవ్ర విహారముతో సరిపోలదని బ్రిటిషు ప్రభుత్వాధికారులు నిన్నటి.

శత్రుసైనికులను జేరవేయుటకు విమానములు

ఉత్తరభాగమున ఇటాలియను సైనికులను విమానములమీద కొనితెచ్చి దింపుచున్నారు క్రింద దిగగానే ఆస్ట్రేలియను మరఫిరంగులు వారిని సంహారము చేయుచున్నవి.

చైనా యుద్ధం

(II)

జెంబో శత్రువశమైనది

చైనా సైనికప్రకటన

చుంకింగు, జూలై 16:—

చైనా సైనికప్రకటన:—

"వెకియాంగు తూర్పుభాగమునున్న జెంబో రేవుపట్టణములో భూమార్గముగా జపానువారు శనివారంరాత్రి ప్రవేశించిరి.

జెంబోకు పడమరనుండివచ్చు జపానుసేనను చైనారాపివేసిరి.

జెంబోకు 10 మైళ్ల నైరుతిగానున్న జాయామలో జపానుసైనికులు దిగిరిగాని చైనా సేన వీరిని సముద్రములోనికి నెట్టివేసెను."

ఫూకేత్ ఉత్తరభాగములో నదితీరపట్టణములను కెయస్యోకియుగాలపైన 6 జపాను విమానములు బాంబులు వేసినవి. నష్టము స్వల్పము.

అలెగ్జాండ్రియాలోని ఫ్రెంచి యుద్ధనావలు

లండను, జూలై 15:—

రాయిటరు ప్రత్యేకవిలేఖరి ఇట్లు వ్రాసెను:—

"అలెగ్జాండ్రియాకు కొద్ది వారములక్రింద అపాయభయము తటస్థించినపుడు అచ్చటి నుండి విచీ (ఫ్రెంచి) యుద్ధనావలు నిర్క్షితిమగు ఒక బ్రిటిషులేవుకు పోవుటకు అంగీకరించెను. ఫ్రాన్సు పతనానంతరము వీటిని నిర్బంధమునందుంచి వీటిలోనున్న ఫిరంగులు తొలగింపబడుటవల్ల ఇవి యుద్ధము చేయుటకు సమర్థములుగా లేవు.

వీటిలో ఒకటి 22189 టన్నులది, 1133 మందికి స్థలముకలదు. 13 అంగుళముల వెడల్పు రంధ్రముగల ఫిరంగులు ఎనిమిది యు, ఇతర చిన్నఫిరంగులును ఉండుటకు స్థానము కలదు.

8 అంగుళముల వెడల్పుకన్నముగలఫిరంగులనుర్చబడుటకు వీలున్న పెద్ద ట్రాయిజర్లు మూడు కలవు. వీటిపేర్లు టార్విల్లి డక్వేన్నే సఫ్రెన్.

880 టన్నుల చిన్న క్రాయిజరున్నూ కాని పేరు డక్వేఫార్డిన్, లీఫార్చ్యూను, డార్బిన్ బాస్కు అను మూడు డిస్ట్రాయరులున్నవి. వీటిలో ఒక్కొక్కటి 1378 టన్నులు.

ప్రోటియో అను జలాంతర్గామి గూడా ఉన్నది. ఇది 2060 టన్నులది.

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా

సెంట్రల్ ఆఫీసు,
బొంబాయి.

నెం. 11. 13-7-1942.

ప్రకటన

బ్యాంకుయొక్క యెనిమిదవ వార్షిక సాధారణ సమావేశము 1942 ఆగస్టు 10-వ తేదీ సోమవారముసాడు సాయంత్రము 3 గంటలకు (స్టాండర్డు టైము) మద్రాసు, పాంతియన్‌రోడ్డు, మ్యూజియం థియేటరునందు జరుగునని యిందుమూలముగా తెలియపరచడమైనది. దిగువ కార్యక్రమము జరుపబడును.

(a) 1942 జూన్ 30-వ తేదీనాటికి తేల్చిన ఆడాయవ్యయపట్టికను, సంవత్సరములో బ్యాంకుయొక్క లాభనష్టముల లెక్కలన్ను, ఆడిటర్ల నివేదికయున్ను చదివి విచారింపబడును.

(b) ఆడిటర్లు యెన్నుకొనబడి వారి వరుమానము నిర్ణయింపబడును.

జే. బి. టేలర్,
గవర్నరు.

ఎంపైర్ ఆఫ్ ఇండియా

లైఫ్ అష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

స్థాపితము 1897.

45-వ వార్షిక నివేదికలోని కొన్ని ప్రధానాంశములు.	మొత్తము ఆదాయం రు 85,61,000 లకు మించినది
	అమలులోనున్న అష్యూరెన్సులు రు 14,84,44,000 లకు మించినది
	ఆస్తులు రు 5,80,86,000 లకు మించినది

కంపెనీస్థాపించినదిలగాయతు చెల్లించినక్లెయిములు మొత్తం రు7,48,66,000 మించినది

కావలెను

తక్కువ ప్రీమియంరేట్లకు, పోటీమీదైన నిర్వహణమునకు, ఖచ్చితమయిన మదింపులకు పేరుపొందిన యీ కంపెనీ తరఫున జీతము, అలవెన్సులపైన జిల్లాఆర్గనైజర్లు, ప్రాతినిధ్యముగాని పనిచేయుటకు ఏజెంట్లు కావలెను.

బ్రాంచి సెక్రెటరీ,
ఎంపైర్ ఆఫ్ ఇండియా లైఫ్ అష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్,
19, రామస్వామి వీధి, త్యాగరాయనగర్, మద్రాసు.

వార్ధా తీర్మానం

(I)

ఇండియా ప్రభుత్వము వైఖరి

త్వరపడి ఎట్టి చర్యకు తీసికొనరను సూచన

(ప్రత్యేకవిలేఖరి)

న్యూఢిల్లీ, జూలై 15:—

భారత కాంగ్రెసు కార్యసంఘం చేసిన తీర్మానము పత్రికలలో ప్రకటించబడిన అనంతరం నేడు రాజప్రతినిధి కార్యసంఘ సభ కొన్నిగంటలసేపు మాత్రమే జరిగింది. ఈ తీర్మానమును గురించి రాజప్రతినిధి కార్యసంఘమువారు చర్చించారని తెలిసింది.

తమపద్ధతిని మార్చుకోరు

"దొరతనమువారిప్పుడు తమ పద్ధతిని మార్చుకోరు. ఇప్పుడవలంబిస్తూవున్న పద్ధతిప్రకారమే ఇటుసైనికులుగా పనిచేస్తూవుంటారు ఇప్పుడు కాంగ్రెసుకార్యసంఘంవారు ప్రకటించిన తీర్మానముపట్ల ప్రజల అభిప్రాయములో కలిగే మార్పులను దొరతనమువారు గమనిస్తూవుంటారు. భారతకాంగ్రెసుసంఘ సభవారి తీర్మానమునుగురించి మేలాటి నిర్ణయమును చేస్తారో అని దొరతనము వారు నిరీక్షిస్తూవుంటారు. దొరతనమువారిప్పుడు కాంగ్రెసువారిమీద వెంటనే చర్య జరపరు" అని యిక్కడి అధికారవర్గాలవారు అనుకొంటున్నారు.

అసాధ్యములైన కోరికలు

తీర్మానముపై ఇండియా ప్రభుత్వమువారి అభిప్రాయం ఈ క్రింది విధంగవున్నట్లు తెలుస్తున్నది.

"ఈ తీర్మానములో తెలుపబడిన పరతులు నెరవేర్చుటకు వీలైనవికావు" యుద్ధం ముగిసిన తరువాత ఇండియాలో యేర్పడగల రాజ్యాంగ విధానమునుగురించి క్రిప్సుగారు యిదివరకే స్పష్టముగా చెప్పారు. యుద్ధము జరుగుతూ వున్నంతసేపు యిప్పుడు రాజ్యాంగవిధానములో గొప్ప మార్పులను చేసేయడల యుద్ధ సన్నాహములకు నిరోధము తప్పకుండా కలుగుతుంది. గనుక అటువంటి మార్పుల నిప్పుడు చేయుటకు వీలులేదు. ఈ తీర్మానములోని ముఖ్యాంశములన్నీ బ్రిటను దొరతనమునకు సంబంధించినవేగాని ఇండియా దొరతనమునకు సంబంధించినవి కావు.

తాత్కాలిక ప్రభుత్వము నిప్పుడే యేర్పరుస్తామనికూడా క్రిప్సుగారు చెప్పేవున్నారు. అప్పుడు కాంగ్రెసు నాయకులలో వారిలో వారికే తీవ్రమైన అభిప్రాయభేదాలు కలిగాయి. కాంగ్రెసువారి పరతులకు బిన్నాగా వెంతమాత్రము అంగీకరించలేదు."

కాంగ్రెసువారిమీద చర్య జరుపుట

దేశములో శాంతికి, క్రమపద్ధతికి, యుద్ధ కార్యములకు భంగకరములైన పనులను చేయుటకు కాంగ్రెసువారు ప్రయత్నించినయెడల దొరతనమువారు వారిమీద చర్య జరపడం తప్పని సరిగానే యేర్పడుతుంది అని కూడా యీ వుద్యోగులు చెప్పారు. కాంగ్రెసువారు తొందరపడి యీలాటి ప్రయత్నమును చెయ్యరన్న ఆశే అధికారుల పింతా తొలగలేదు.

రష్యారంగమున పోరాడు ఉద్దేశ్యం

మీరట్ కుట్రఖైదీ విడుదల కోరుట

అజ్మీరు, జూలై 15:—

ప్రస్తుతం ఫెడరేషన్ సెంట్రలు జెయిలులో దేశరక్షణచట్టం క్రింద శిక్ష అనుభవిస్తున్న పాకర్ ఇస్మానీయను మీరట్‌కుట్ర కేసు ఖైదీ రష్యా యుద్ధరంగమున సోవియటుసేనలతో కలిసి పోరాడు అవకాశం తనకు కలిగించుటకు రష్యా పెరోలుమీద విడుదల చేయమని సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమునకు దరఖాస్తుపెట్టుకొన్నట్లు ఆరడోక మిత్రునికి వ్రాసిన లేఖలో తెలిపియున్నాడు. పాకర్ ఉస్మానీగారు పెరోలు జెయిలునుండి యిప్పుడు ఫెడరేషన్ జెయిలుకు మార్చబడిరి.

తంతి ప్రకటన

బొంబాయి, జూలై 15:—

తంతివార్తల ఒత్తిడికుగాను టెలిఫోనుసంబంధాలు సరిగాలేకపోవుటచేతను కలకత్తా, సుపరాను, ఢిల్లీ, న్యూఢిల్లీలకు తంతివార్తలు ఆలస్యమగునని బొంబాయి సెంట్రలు టెలిగ్రాఫు ఆఫీసు చీఫుమాస్టరు తెలుపుచున్నాడు.

మీరట్ కుట్ర

(ప్రత్యేకవిలేఖరి)

మీరట్, జూలై 15:—

మీరట్ కుట్రకేసు ఖైదీ పాకర్ ఇస్మానీ పెరోలుపై విడుదలకు దరఖాస్తుపెట్టుకొనుట గురించి ఆరడోక మిత్రునికి వ్రాసిన లేఖలో తెలిపియున్నాడు అనుట సత్యమే. ఈ దరఖాస్తు ఆయన తరఫున ఆయన న్యాయవాది పెట్టినదా లేదా అనుట తెలియదు. ఆయన ఆరోగ్యము బాగుగా లేదనియు, ఆయన కుటుంబీకులు ఆయనను చూడవలెనని కోరుచున్నారనియు, ఆయన తన దరఖాస్తులో పేర్కొనియున్నట్లు తెలియవచ్చినది.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఆషాఢ శు॥ చతుర్థి
1942 సం॥ జూలై 17 శుక్రవారం
శు॥ చ రా 8-38 ముఖ ఉ 9-57 వర్జ్యం సా 6-12 మొ 7-51 కు.
శు॥ పంచమి జూలై 18 శనివారం
శ॥ పం రా 8-28 పూర్వాష ప 10-42 వర్జ్యం సా 5-59 మొ 7-36 కు.

ఆంధ్రపత్రిక
1942-వ సం॥ జూలై 16 తేది
గురువారము

కాంగ్రెసుపార్టీ నిర్ణయం

పాకిస్థాన్ సిద్ధాంతమును ఆమోదించుచు, గతఏప్రిలు 23-న తేదీన కావింపబడిన తీర్మానమును మదరాసు శాసనసభా కాంగ్రెసుపక్షము వారిపుడు రద్దు చేసికొనిరి. ఈ నిర్ణయ మెవరికిని ఆశ్చర్యము గల్గింపదు. వెనుకటి సమావేశమును, రాజగోపాలాచారిగారు సక్రమముగ జరిపి యన్నయెడల, ఈపక్షమువారపు డట్టి తీర్మానమును ఏమాత్రమును ఆమోదించి యుండెడివారు గారు. ఆ తీర్మానము ఈ రాష్ట్రము నందలి ప్రజలయొక్కగాని, శాసనసభ్యులయొక్కగాని అభిప్రాయము నేమాత్రమును వ్యక్తీకరించియుండలేదు. కాంగ్రెసు పక్షవారపు డట్టి తీర్మానముగా వించి రనువిషయమును ప్రజ లాకస్మికముగ దెలిసికొని చాలదిగ్భ్రమ జెందిరి. ఆ నిర్ణయము నిపుడు రద్దుచేయుట వలన, కాంగ్రెసు పక్షము వారు తామొనర్చిన గొప్పపొరబాటును కొంతవరకిపుడు సవరించుకొనిరి. ఈ సందర్భమున రాజగోపాలాచారి, సాంబమూర్తిగార్లవంటి, ప్రముఖులు కాంగ్రెసు పక్షమునుండి విడిపోవలసివచ్చుట సంతాపకరమను విషయము నిజమే. కాని వ్యక్తులకంటె దేశమెక్కువది. ఎంతటి వ్యక్తులైనను దేశశ్రేయస్సునకు విరుద్ధముగ వ్యవహరించుచున్నపుడు, వారిని విడనాడక తప్పదు. రాజగోపాలాచారి ప్రభృతులు ఇంతకాలము ఆగకుండ మొదటనే రాజీనామాల నొసగి యుండవలసినది. అటుల జరిగినచో, క్రమశిక్షణచర్య రాద్ధాంతమంతయు అవసరమయ్యెడిదిగాదు. ఆలస్యముగ నిపుడైనను వీరు రాజీనామాల నొసగుటవలన, వారిపై రాష్ట్రసంఘములు క్రమశిక్షణచర్య కైకొనవలసిన అవసరమును తప్పించిరి.

రాజగోపాలాచారిగారు నిన్నటి సమావేశమునందు, తమ పాకిస్థాన్ సూచనను సమర్థించుకొనుటకంటె, తాము వ్యవహారమున "కపటము" గ ప్రవర్తింపలేదని నిరూపించి, అట్టి ఆరోపణనుండి తనను "విముక్తి" నొందింపవలసిన దని గోరుట కెక్కువ శ్రమపడిరి. కాని, వారి వాదము సభ్యులకు నచ్చినటుల కనుపింపదు. రాజగోపాలాచారిగారు ఏప్రిలులో జరిపిన సమావేశమునకు సభ్యు లందరకును నోటీసుల నంపియుండలేదు. "పరిమిత మగు వ్యవధిలో" తనకు "సాధ్యమైనంత మందికి" మాత్రమే నోటీసుల నంపెను. పాకిస్థాన్ ప్రతిపాదనను చర్చించుటకుగాను రాజగోపాలాచారిగారు సమావేశము నుద్దేశించియున్నను, అట్టితీర్మానము చర్చకు దేబడు నని సభ్యులకు నోటీసు ద్వారా గాని, పత్రికలలో ప్రకటన రూపమునగాని ముందుగ నేమాత్రమును దెలిపియుండలేదు. అయినను కాంగ్రెసుపక్షసభ్యులుకాని రాజగోపాలాచారిగారి ఆంతరంగికులకే విషయమై కొన్నిరోజులకు ముందుగనే తెలిసినటుల నిదర్శనములు గలవు. కాంగ్రెసుపక్షపు డిప్యూటీ లీడరును, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు నగు శ్రీ ప్రకాశం పంతులుగారికి గూడ, సమావేశము ప్రారంభమగుటకు కొన్నిగంటల ముందు వరకును ఇట్టి తీర్మానము రానున్నదను విషయము దెలుపబడలేదు. ఈ పద్ధతులు సరియైన వని యెవరైన అనగలరా! జాతీయోపసంఘమువారు ఆచారిగారి పాకిస్థాన్ సూచనను నిరాకరించిన పిమ్మట, పార్లమెంటరీ బోర్డు అధ్యక్షులగు సర్దారు వల్లభాయిపటేలుగారు "కాంగ్రెసు పక్షమును సమావేశపరచి, పాకిస్థాన్ తీర్మానమును గురించి మరల వారి అభిప్రాయమును గనుగొనవలసినద"ని, ఉత్తరవును గావించినపుడు, రాజగోపాలాచారిగారు రందుకు నిరాకరించి కాంగ్రెసుపక్షము ఈ విషయమున తన యభిప్రాయమును వెల్లడించుటకు అవకాశము లేకుండ జేసెను. ఇట్టి పరిస్థితులలో రాజగోపాలాచారిగారి వాద ప్రతిభావిశేషములన్నియు గూడ, ఆత డనుసరించిన పద్ధతులు సవ్యమైనవను భావము గల్గింపలేక పోవుటయం దాశ్చర్యము లేదు.

ఈ సందర్భమున రాజగోపాలాచారిగారు, కాంగ్రెసుశాసనసభ్యులు పాకిస్థాన్ ప్రచారము విషయమున కాంగ్రెసు సంఘముల ఉత్తరువుల శిరసావహింపనక్కరలేదని గావించుచున్న వాదము మరింత విచిత్రముగనున్నది. శాసనసభావ్యవహారములకు సంబంధించినవిషయములయందే కాంగ్రెసు సంఘముల ఆజ్ఞలను వారు పాటింపవలసియుందు రనియు, దేశమునం దితర రాజకీయముల సందర్భమున అటుల పాటింపనక్కరలేదనియు శ్రీ ఆచారిగారు ప్రోత్సహించుచున్నారు. అట్లగుచో, ఎవరైనను శాసనసభయందు కాంగ్రెసు సభ్యులుగనే యుండియు, దేశమునమాత్రము కాంగ్రెసుకు ప్రతికూలప్రచారము సాగించుచుండవచ్చును. కాంగ్రెసు నిబంధనలయం దట్టి వాఖ్యానమున కవకాశమున్నను గూడ—ఆత్మగౌరవము గల వ్యక్తులెవరునుగూడ అట్టి పద్ధతి ననుసరించుటకు పూనుకొనెదరని తలంపము. కాని అట్టి సందిగ్ధత నిబంధనలయం దెక్కడను లేదు. కాంగ్రెసు శాసనసభ్యులు సంతకమొనర్చిన ప్రమాణపత్రమున "శాసనసభలందును, దేశమునందునుగూడ" కాంగ్రెసు నిర్ణయములననుసరించి వ్యవహరించెద మని స్పష్టముగ తెలుపబడెను. కనుక, రాజగోపాలాచారిగారి వాదము శాసనసభ్యులచే త్రోసివేయబడుటయుక్తముగనే యున్నది. గనిష్ఠ రాష్ట్రమున కాంగ్రెసువాదులయందు వివాదములు సమసి, దేశస్వాతంత్ర్యసాధనకు కాంగ్రెసు నిర్ణయించు కార్యక్రమమును జయప్రదముగ సాగించుట కందరును కృషిసల్పుట కనుకూలమగు వాతావరణ మేర్పడునని నమ్మెదము.

వ్యాఖ్యలు-విమర్శలు

—(*)—

సరిహద్దుల విషయమై అభిప్రాయభేదాలునయించినప్పటికి ప్రత్యేక ఉత్కళరాష్ట్రి మేర్పడినందుకు సంతసించనిఆంధ్రుడుండడు. ప్రత్యేకాంధ్రరాష్ట్రి మేర్పడునప్పటికి సరిహద్దుల తగాదా పుభయులకూ అనుకూలంగా, సమరసంగానే పరిష్కరించుకోవచ్చును. అంతవరకూ ఉత్కళరాష్ట్రంలో నేరివుండే తెలుగువారియొక్క హక్కులను కాపాడటం ఉత్కళప్రభుత్వంవారియొక్క విగ్యుక్త ధర్మంకాదా?

* * *

గంజాం, కోరాపుట్టిజిల్లాలలో కాపురం వుంటూవున్న ఆంధ్రులు నిన్నా నేడూ అక్కడికి వలసవెళ్లినవారు కారు. వారి తాతలు, తాతలకుతాతలు, ఎన్నెన్ని తరాలు గానో ఆదేశాన్ని జన్మభూమిగానూ, ఆంధ్రదేశంలో ఒకభాగంగానూ పరిగణిస్తూ వచ్చారు. ఏ కారణంచేత నైతేనేం ఈ రెండుజిల్లాలూ ప్రస్తుతం ఉత్కళంలో చేర్చివేయబడినవి. అంతమాత్రాన ఈ జిల్లాలలోవుండే తెలుగువారిని పరాయివారుగ భావించి ప్రభుత్వోద్యోగాలకు గాని, కళాశాలల్లో ప్రవేశానికిగాని డొమిసైల్ సర్టిఫికెట్టులను కోరటం న్యాయమా? సబబా?

* * *

పాఠశాలల్లో తెలుగు తీసివేశారు. కోర్టు పనులకు ఉరియాభాషనే వాడుతున్నారు. తెలుగువారున్న ప్రాంతాలలో కూడా వోటరుల జాబితాలు ఉరియాలో మాత్రమే తయారుజేస్తున్నారు. వ్యక్తి స్వాతంత్ర్యం, భాషా స్వాతంత్ర్యం, పౌర స్వాతంత్ర్యం ప్రాముఖ్యం వహించిన ఈ రోజుల్లో, ఉత్కళరాష్ట్రంలోని ఆంధ్రులను మైనారిటీగా భావించినప్పటికీ వారి రింతకంటె ఎక్కువ ఆదరణకు అర్హులుకారా?

* * *

సహజమైన, న్యాయమైన, సహేతుకమైన ఆంధ్రుల హక్కులనీ విభంగా భంగపుచ్చటం చేత ఆంధ్రమండలాలను ఉత్కళరాష్ట్రంలో చేర్చటంవల్ల కలిగిన అన్యాయపెట్టెలో ఇందువల్లనే విదితమవటంలేదా? ఆంధ్రమండలాలను ఉత్కళరాష్ట్రంనుంచి వేరుచేసి, ఆంధ్రరాష్ట్రంలోకి, (ఆంధ్రరాష్ట్రం ఏర్పడేలోపుగా ప్రస్తుతమదరాసురాజధానిలోకైనా) చేర్చటం ఎంత అవసరమో దీనివల్లనే రుజువవటం లేదా?

* * *

ముంబెయ్యడో రాష్ట్రి విభజన జరిగేవరకూ, సరిహద్దు సమస్యలు పరిష్కారమయ్యేంతవరకూ, ఉత్కళ రాష్ట్రాంధ్రులీవిధంగా కష్టాల పాలుకారాదు. వీరికష్టాలు తొలిగించి, న్యాయం కలగజేయవలసిందని ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ విజయరాగారు ఉత్కళ ప్రధాన మంత్రి పర్లాకిమిడి మహారాజుగారికి వ్రాసిన ఉత్తరం ఉత్కళ మంత్రివర్గపక్షం వారి సభలో చర్చించబడుతుందని శ్రీ గోదావరిస్ మిశ్రాగారు జబాబిచ్చారు. కంటికి కనుపించుతూవుండే అన్యాయాన్ని అన్యుల సలహాతో పనిలేకుండా మంత్రులే తొలిగించి వుండవచ్చు మంత్రివర్గంవారితో ఆలోచించిన పిమ్మటనైనా ఉత్కళమంత్రులు తమ ధర్మాన్ని స్థిరపరచి, నిర్వర్తిస్తారని ఆశిస్తున్నాము.

* * *

ఫిలడెల్ఫియాలోని ఫ్రాంక్లిన్ విద్యాలయంవారు శాస్త్రజ్ఞులకు చేయగల సత్కారాల్లో ఫ్రాంక్లిన్ పెడలును బహూకరించటంకంటె గొప్ప సత్కారం మరొకటి లేదు. ఇదివరలో ఈ విధంగా ఈ ప్రతిష్ఠాపనచేత సమ్మానింపబడినవారిలో ప్రపంచ విఖ్యాతులైన ఆల్బర్ట్ ఐన్‌స్టైన్, డాక్టర్ మాక్మిలన్, డాక్టర్ కాంపన్ ప్రభృతులున్నారు.

* * *

నెల్లూరు జెంగుపూరులో మద్రాసుగవర్నరుగారు సర్. సి. వి. రామన్‌గారికి తాము స్వయంగా ఈ బహుమతిని అందజేశారు.

సర్. సి. వెంకట్రామన్‌గారు రిడివరకు నోబెల్ బహుమతిని పొందినవారు. వారికి ఫ్రాంక్లిన్ బహుమానం రావటంలో ఆశ్చర్యమేమీ లేదు. కాని భారతీయులలో ఇందరు మహాపండితులు, శాస్త్రవేత్తలుండికూడా భారతీయులు బ్రిటిషువారిచేత స్వపరిపాలనకు అనర్హులుగా భావించబడటం అత్యాశ్చర్యంకాదా?

* * *

కిరసనాయిలుకు కరువొచ్చింది. దినుకటివలె కిరోసిన్ నూనె లభించటం దుర్లభం. పట్టణ వాస్తవ్యులు విద్యుద్దీపాలతో గడిపినా పల్లెటూళ్ళ వారికనుంచి ఆముదపు దీపాలను సంతరించుకోవలసి వస్తుంది. ఇదీ పొందుకు మంచిదే. దేశంలో ఆముదాల పంట అభివృద్ధిచెందటం, ప్రజలకుకంటిచూపు చెడకుండా వుండటం ఈ రెండూ ఇందువల్ల కలిగే లాభాలు.

* * *

ఆముదపు దీపాలకుతోడు, కిరసనాయిలుకు ప్రత్యామ్నాయంగా వేరుశనగనూనెతో వెలిగించేలాంపు నొకదానిని స్కూల్ ఆఫ్ టెక్నాలజీవారు కనిపెట్టారనీ, రెండుణాల నూనెతో కాంతివంతమగు దీపం 8 గంటలు వెలుగుతుందనీ తెలుస్తున్నది. కిరసనాయిలు లేనిచోట్ల ఈ లాందరులుకూడా వుపకరించవచ్చు.

బ్రిటిషువారు

అధికారం వదలరు

టైమ్సుపత్రిక నిర్మొగమాటంగా తెలుపుట

కాంగ్రెసు వర్కింగుకమిటీ తీర్మానంపై బ్రిటను, అమెరికా పత్రికల వ్యాఖ్యలు

లండను టైమ్సు

లండను, జూలై 15:—

కాంగ్రెసు వర్కింగుకమిటీవారి తీర్మానంపైన లండనుటైమ్సుపత్రిక చేసిన వ్యాఖ్యానం నిన్న ప్రచురింపబడినది. దానికి ఈ క్రింది వాక్యాలు చేర్చవలెనని రాయిటరు తెలిపెను:—

"కొత్తబేరం ప్రస్తావనేరారు. ఇంతకు యిస్తామన్నదే విస్తృతమైనది, పరిపూర్ణమైనది. కాంగ్రెసుపార్టీ చేయవలసిన గొప్పపని ముస్లిములతో, ఇతర పెద్ద అల్పసంఖ్యాక వర్గములతో సమాధానం కుదుర్చుకొనుట."

బ్రిటనుచేసేదేమో చేస్తుంది. బ్రిటిషు అధికారులు ఈ ఉపద్రవకాలంలో తమ అధికారాన్ని భారతీయ హస్తములలోనికి భద్రంగా మార్చు యేర్పాటులేకుండ ఆ అధికారాన్ని వదలిపెట్టజాలరు, వదలిపెట్టరు. ఇది వారు చేయరనుటస్పష్టము. ఇండియా స్వాతంత్ర్యమును, దానితో మిళితమైన సమష్టిపక్షవిజయమున మాట కాకి తనానికి వదలిపెట్టరు."

"యార్కుషైరుపోస్టు" వ్యాఖ్య

లండను, జూలై 15:—

"యార్కుషైరుపోస్టు" మంగళవారం రాత్రి గాంధీ మహాత్ముడు చేసిన ప్రకటనపై ఇట్లు వ్యాఖ్య చేసినది:—

అలాంటి పత్రము గురించి సహనముతో వ్యాఖ్య చేయడం కష్టం. వారు చేసిన తీర్మానము బట్టి రాజకీయనిబద్ధులతో కాంగ్రెసు నాయకులకు బొత్తుగా పరిచయం లేనట్లున్నది. ఇండియాకు గొప్ప ఉపద్రవము ఏర్పడినది. క్రూరమైన పరభక్షక రాజ్యమొకటి ఇండియాపై దండెత్త దలచుచున్న సమయంలో, సాంఘికకలహాలను పుట్టించి గలట్టిన్నీ, ఇండియా నాయకులు, బ్రిటిషు ఉద్యోగులు చేయవలసిన గొప్పపనియైన ఇండియా రక్షణనుండి దృష్టిని మరల్చునట్టివియైన తీవ్రరాజ్యాంగ మార్పులను కాంగ్రెసు సూచించుచున్నది. యుద్ధంలో గెలిచి ఆక్షిసు దురాక్రమణోపద్రవము తొలగింపబడినతర్వాత నే ఇండియాలో పెద్దమార్పు భద్రంగా, సవ్యంగా చేయతీలసును. ఈ యథార్థస్థితిని కాంగ్రెసు నాయకులు గ్రహించి, యిప్పటికే బ్రిటిషు ప్రభుత్వము ఇస్తామన్న యెక్కువ అధికారాన్ని అంగీకరిస్తే కాంగ్రెసు నాయకులు నిజమైన దేశభక్తులవలె వర్తించినవారవుతారు. అట్లాచేయడం సామాన్యవిషయమేగాక రాజనీతిపరులు చేసేపనిగానుండును.

లివర్పూలు డెయిలీపోస్టు

లివర్పూలు డెయిలీపోస్టు:—కాంగ్రెసు వర్కింగుకమిటీకి బొత్తుగా స్థితిగతులను గుర్తించేబుద్ధి పోయినట్లున్నది. ఈ లాంటి సందర్భములలో ఆ కమిటీ ఏమి తీర్మానము చేసినా లెక్కలేదు. ఇటీవల ఆ కమిటీచేసిన పొరపాట్లవల్ల తమపక్షంలో ముఖ్యులను పోగొట్టుకొన్నారు. యుద్ధానికి ఇండియా కావాలని అంటున్నా అందుకు ఎవరి సహాయం అవసరమో వారిని విరోధము చేసుకొన్నారు. ఒక ముక్కలో చెప్పాలంటే, మనలను, మనమిత్రదేశాలను అల్లరి పెట్టగానికి ఆ కమిటీ ఈ యుద్ధాన్ని అవకాశం చేసుకుంటున్నది. ఆ కమిటీవారికి రాజనీతి లేదనడానికి ఇంతకంటె వేరే గొప్పనిదర్శనం లేదు."

బర్మింగాం పోస్టు

"బర్మింగాం పోస్టు" ఇట్లు వ్రాసినది:—

నిర్మొగమాటంగా చెప్పాలనంటే, ఇండియా క్షేమంకంటె తనక్షేమాన్ని ఎక్కువగా గమనించవలెనని కాంగ్రెసుచే కోరబడినది. ఎప్పటికైనా బ్రిటిషువారు ఉపసంహరిస్తే, అది చాలా నష్టపడును. ఇంతలో ఎల్లప్పుడు, హిందూ క్షేమాన్నే ఆలోచించుచూ, కడకు గాంధీగారి సాత్వికశాసనోల్లంఘన విధానమును అనుసరించుటకు సిద్ధంగా నున్నది. జపానువారు కలకత్తాకు, ఢిల్లీకిగూడ దెబ్బకొట్టగలంతదూరంగా నుండగా, ఏమిటి ఈ తెలివి తక్కువ అంతా! శాంతివాది అయినగాంధీగారి అనుగ్రహంవల్ల బ్రిటిషు సైనికులు, బ్రిటిషు నాయకత్వమున ఇండియను సైనికులు ఇండియాను కాపాడడానికి తమ రక్తాన్ని అర్పించవచ్చుట. పూలానా అల్లరు, పండితు నెహ్రూగార్ల దయవల్ల ఇండియాయొక్క అపార సహజ సంపదలను సరిగ్గా కేసి, ఆక్రమించేయుటకు బ్రిటిషు సివిలియనులు ఇండియాలో ఊండవచ్చును. కాని ఇండియాపని ముగియగానే త్వరగా తొలగింపుకు లోబడి సివిలియనులు వుండాలట. ప్రతిపనికి శాసనోల్లంఘనము అడ్డుగానుంటూనే సైనికులు తమధర్మం నిర్వర్తించాలట. నిజంగా వర్కింగుకమిటీ తీర్మానించిన విధంగా ఇండియా అంతా అనుకొనుచున్నదని భావిస్తే ఇండియాగతి ఏమవుతుందాయని నిరాశచెందవలసి యుండును."

వాషింగ్టను అభిప్రాయము

వాషింగ్టను, జూలై 16:—

ఇండియానుండి బ్రిటిషు పరిపాలనను ఉపసంహరించవలెనని కోరుకూ కాంగ్రెసు వర్కింగుకమిటీ చేసిన తీర్మానమునకు ఇక్కడ అననుకూలభావం కలిగింది. ఎక్కువగుచున్న జర్మను ఉపద్రవాన్ని ఎదుర్కొనటకు యునైటెడు దేశములు తంటాలుపడుతుంటే గాంధీగారు, అతని అనుచరులు మొండిపట్టుగా నుండుటవల్లనుహా తుత్మనినిజాయతీ గురించిన్నీ, ఇండియాకు కలిగిన ఉపద్రవాని గురించి పూర్తిగా గుర్తించుశక్తి గురించిన్నీ అనుమానించవలసి వచ్చినది.

"ఇండియాలో జపాను ప్రాబల్యము ఏర్పడగలప్పటికిన్నీ, బ్రిటిషు శక్తిని నీరగార్చడానికి గాంధీగారు పట్టుపట్టినట్లున్నది" అని వాషింగ్టను స్టార్ పత్రిక వ్రాసింది.

టైమ్స్ ఆఫ్ ఇండియా

'కాంగ్రెసు తీర్మానం కేవలం వితండంగా వుండటమే కాకుండా, అత్యంత ఉపద్రవకరమైనదికూడాను-స్వతంత్ర హిందూదేశంయొక్క మనుగడకు హానికరం; చైనా, రష్యా దేశాలకు అపాయకరం' అని టైమ్సు ఆఫ్ ఇండియా పత్రిక కాంగ్రెసు వర్కింగుకమిటీ తీర్మానాన్నిగురించి నేటి సంపాదకీయంలో వ్రాసింది.

బొంబయి క్రానికల్

బొంబయి క్రానికల్ పత్రిక కాంగ్రెసు తీర్మానాన్ని పూర్తిగా ఆమోదించటమూ లేదు, తోసివెయ్యటమూలేదు. హిందూదేశంలోవుండే ప్రధాన పక్షాలన్నింటికీ సమ్మతిత్వం కలిగివుండే తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుచేసి కాన్‌స్టిట్యుయంటు అసెంబ్లీ ద్వారా హిందూదేశంలోని ప్రజలందరకూ అంగీకార యోగ్యమైన భారత రాజ్యాంగచట్టాన్ని తయారుచేయడమనే కాంగ్రెసుప్రణాళికను ఇప్పుడు అమలుజరపటం ఇంతకంటె ఉత్తమంకాదా అని ఈ పత్రిక అడుగుతున్నది.

రష్యా యుద్ధము

(1-వ పేజి తరువాయి)

త్వరగా తెచ్చుకొనుటకు, పంపుటకు ఆటంకములేర్పడియున్నవి. జర్మనుల నష్టములు, ముఖ్యముగా వరోనెజ్ ప్రాంతమున దిగ్భ్రమ కొల్పుచున్నవి. కొన్ని ప్రదేశములలో జర్మను సైనికులు తమవారి శవముల మీదుగా నడచి వచ్చుచున్నారన్న అతిశయోక్తి యేమియులేదు. అపూర్వమైన ధీమితో, సహనభావముతో రష్యా సైనికులు శత్రువు నెదుర్కొనుచు, తమలో నొక్కని ప్రాణమునకు నలుగురు శత్రువులను బలిచేయుచున్నారు. బగూచార్ దక్షిణమున జర్మనుల ఒత్తిడి తగ్గలేదు. ఇంకను దక్షిణమున రాస్టన్‌పై యుద్ధము తాత్కాలికముగా మందగించియున్నది. లిసిచాంస్కును వదలిన మీదట ఈ ప్రాంతమున సోవియటు సైన్యములు రెండవసారి వెనుకకు తగ్గియుండెను. ఎయిడారు నది కేవైపున సోవియటు బలములున్నవో తెలియదు. కాని ఉభయులు తమ సైన్యములను పునర్నిర్మించుకొనుచు, మరియొక యుద్ధమునకై సిద్ధపడుచున్నారనుట స్పష్టము. వరోనెజ్ రంగమునందలి వున్నత పార్శ్వమున యుద్ధప్రారంభశక్తి సోవియటు సైన్యమునకేలగు. ఇచ్చట సోవియటు సైన్యముల దాడులను ప్రతిఘటించుటకుగాను జర్మనులు యితర రంగములనుండి సైన్యములను తెప్పించుకొనవలసి వచ్చినది. దినమున కనేకసార్లు జర్మనులు గొప్ప లాంకుదళములతో తిరుగుదాడులు గావించుచున్నారు. కాని కొద్దిరోజుల క్రిందట టతమనుండి సోవియట్లుతీసుకొన్న స్థిప్రదేశమును వారు తిరిగి ఆక్రమింపజాలకపోయిరి. వరోనెజ్ నుండి జర్మను సైన్యములను మరలించుట, ఉత్తరముగా జర్మనులు వ్యాపించుకుంటేచేయుట యిచ్చట సోవియటు అనుకూలాంశములైయున్నవి.

ఫార్మోజా ప్రజల తిరుగుబాటు

40 మంది జపాను అధికారులు చంపబడిరి

బొంబాయి, జూలై 15:—

ఫార్మోజాద్వీపంలో విప్లవకారులు 19 మాయిలేవుపై దాడిచేసి 40 మంది జపాను అధికారులను చంపిరి. అచట ఒక్క సారిలో జరిగిన మూడవ తిరుగుబాటు యిది.

జపానువారిచే అచట నెలకొల్పబడిన అధికార్లు మీటింగుచేస్తే ఆ సభలలో బాంబులు వేయబడెను. ఇదివరలో ఆమాయి మీదకు విప్లవకారులు జూను 17 తేదిని, జూను 26 తేదీని దాడి జరిపియుండిరి. అనటి జపాను జాకా కార్యాలయములను సప్లయి డిపోలను నష్టపరచిరి.

గౌ॥ సర్ మహమ్మదు ఉస్మాన్

మద్రాసు, జూలై 16:—

సర్ మహమ్మద్ ఉస్మాన్‌గారు గవర్నరు జెనరలు కార్యనిర్వాహక సర్దారు సందు పోస్టుస్, పైమానికశాఖా సభ్యత్వమును సెలిగ్రాము ద్వారా నేడు దయచేసి స్వీకరించిరి.

ఉద్యోగుల మార్పులు

మదరాసు, జూలై 16.—

హెచ్. సి. పాపు వర్తుగారు శలవునుండి రాగానే ప్రసిడెన్సీకాలేజి ప్రిన్సిపాలుగ నియమింపబడిరి.

జె. ఎం. ఎస్ పుసుగారు మదరాసుపోర్టు డిపార్టుమెంటు డ్రెజ్జింగు ఇనస్పెక్టరుగ నియమింపబడిరి.

సి. జి. తరళిగారు సర్వే అసిస్టెంటు డైరెక్టరు డిప్టీ డైరెక్టరుగ నియమింపబడిరి.

పంచాయతీ బోర్డుల రద్దు

మదరాసు, జూలై 14:—

కర్నూలు జిల్లాలో కోయిలకుంట్ల పంచాయతీబోర్డు, తూర్పు గోదావరిజిల్లాలో కొత్తపల్లి పంచాయతీబోర్డు, గుంటూరు జిల్లాలో ఇంకొల్లు పంచాయతీబోర్డుల పరిపాలన సక్రమముగా జరుగనందున వాటిని రద్దుచేస్తూ ప్రభుత్వం ఉత్తరవు చేసెను.

అడిషనలు మునసబులు

మధుర, కడబూరు, బ్లూరులందు అడిషనలు జిల్లామునసబులుగ కె. ఎస్. వెంకట్రామను ఐ. సి. ఎస్, పి. టి. రామకోనాయరు సి. సి. ఎస్, ఎం. డి. రాజు ఐ. సి. ఎస్. గార్లను ప్రభుత్వంవారు నియమించిరి.

పచ్చప్పకాలేజిలో ప్రభుత్వకచేరీలు

మదరాసు పచ్చయ్యప్ప కాలేజి భవనములందు ఆర్ట్సుబ్లాకు భవనము జులయి 20 వ తేదీనుండి రక్షితస్థలముగ నెంచబడును. అనదు ప్రవేశించుటకు అనుమతి యుండవలె నని నియమములను సభ్యులవారు ప్రకటించిరి.

మీబిడ్డ ఆరోగ్యమునకు తల్లిపాలే అవసరము

పండిత నోరి రామశాస్త్రులవారి
క్షీరవర్ధని
తల్లిపాలను వృద్ధిచేయును
ఆయుర్వేద నిలయం, బెజవాడ.

నెరసిన వెంట్రుక లుండవు

రంగు వేయుటవలన కాదు. నిరపాయకరమగు మా ఆయుర్వేద సువాసననూనె వెంట్రుకలకు సహజమైన నలుపురంగు శాశ్వతముగా చేకూర్చును. నమ్మకములేనిచో డబ్బువాపసు గ్యారంటీ తీసుకొనుడు. కొద్దిగా నెరసిన వారికి అనుకూలించు సీసా ఖరీదు రు 2/8/- అంతా నెరసినవారికి రు. 4/- ఆంగ్లమున వ్రాయుడు. మరా: మెదడుకు, కండ్లకు టానిక్‌గా పనిచేయును.
SANKATHARAN OUSHADHALOY
No. 32 P. O. Katrisarai (Gaya.)

లక్షోటా ప్రశ్నలు

అయిదు ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీళ్లువేసి పంపిన దేవీ మహిమచే ఫలితములను వ్రాసి మీ సీళ్లకవరు సహా పంపుటకు రు. 1-8-0. శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం, టెంపుల్ స్ట్రీట్, కాకినాడ.

గర్భ బహిష్టు

నిజారణకు, దంపతి-నభ, భోగ శేషం ఉండా, నిశ్చయముగా పనిచేయును. శాశ్వతముగా ఆపుటకు రు. 4-4-0. తాత్కాలికముగా 6 మాసములకు రు. 1-4-0. ప్రసవము, సులభమయిన ప్రసవము. 24 గంటలలో పూర్తిప్రసవము. వెల రు. 2-5-0. కాంట్రాక్టుకూడ తీసికొనబడును. కరపత్రము కూర్చు కరపత్రమును దూడుము. కాబులు యింగ్లీషులో వ్రాయుము.
KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaiguri).
Branch:70, CORNWALLIS ST, Calcutta.

మహాఖండార్గకలేహ్యం 6.

అజీర్ణము పైత్యము వాంతులు మొదలైనవాటిని హరించి జీర్ణశక్తినికలిగించును. 15తులిడబ్బి రు 1 ఐ. పి. రు 0-7-0 పి. శ. ఏ. అందు కంపెనీ, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

FRENCH ART PHOTOES
FREE
TAKEN FROM REAL LIVES OF YOUNG GIRLS IN VERY CHARMING & REAL POSES
SAMPLES AGAINST -/8/- POSTAGE STAMPS WITH CATALOGUE FREE.
THE WEEKLY SOCIAL REFORMER
P.O. SUBATHU. SIMLA.

యునైటెడ్ ఇండియా
లైఫ్ అస్యూరన్సు కంపెనీ లిమిటెడ్. మద్రాసు.
ప్రకటన

విశాఖపట్టణము, గోదావరి (తూర్పు, పశ్చిమ) గుంటూరు, కృష్ణా, నెల్లూరు జిల్లాలపని నిర్వహించుటకు కాకినాడ, రామేశంస్ట్రీటులో ఒకబ్రాంచి నెలకొల్పితిమని తెలియజేయుటకు సంతసించుచున్నాము.

మా పాలిసీదారు లందరు, మా బ్యాంకులలో మాదిరిగానే పదరు బ్రాంచి ఆఫీసులోగూడ తమ ప్రీమియములను చెల్లించవచ్చును.

పైన తెలిపిన జిల్లాలలో మాతరఫున ప్రాతినిధ్యము వహించి పనిచేయదలతి, పలుకుబడియున్నవారు కాకినాడ, బ్రాంచి మేనేజరుగారికి వ్రాసికొనవచ్చును.

3 ఆర్లు లో నొక గడియారము

"రిలయన్సు"

పేరెన్సెలుగారము, వ్యాపారస్థులకు రోలునోట్లు రేటు, మాటుపట్టి ఉన్నవి. ఇవ్వబడ్డ ఇన్సు మీద నుంచు ఒక ప్రత్యేకమైన కాలము, 15 జాయింట్లు గల, రత్నము, లివర్ మూవుమెంటు యుంచబడినది. దమల పోసంటు కాపాడును.

3 ఆర్లు విశ్వసింపదగినవి. సాదా డయల్ రు. 50

AT THE SIGN OF THE CLOCK TOWER
Orr & Sons Ltd
MADRAS, OOTACAMUND, RANGOON.
POST BOX No 317 MADRAS

గుంటూరులో బీదలకు బియ్యపుడిపో

—(:)—

ఆహారపదార్థముల యెగుమతి నిషేధాలోచన

ఉపసంఘపుస్థాపన - ప్రథమ సమావేశము

(స్వకీయవిలేఖిని)

గుంటూరు, జూలై 13:—

నిన్న సాయంకాలము కలెక్టరుగారి దర్బారుహాలులో గుంటూరులో ముఖ్యులైన వర్తకులు, పురజనులలో ముఖ్యులు, ధరల కంట్రోలు విషయమును గూర్చియు, ఆహార పదార్థముల నమ్ముటకు డిపో విషయమై చర్చింపకలెక్టరుగారి కోరికపై చర్చించిరి. ఈసమావేశమునకు శ్రీయుత పి. యేమినన్ కలెక్టరుగారు అధ్యక్షత వహించిరి. సమావేశమునకు శ్రీయుతులు కేశరాజు హనుమంతరావు, పంగులూరి శేషతల్పశాయి, బారు గోవిందరావు, గుంటూరు డెప్యుటి రిజిస్ట్రారు శ్రీయుత నీలకంఠముగార్లు హాజరైరి.

సమావేశోద్దేశములు

శ్రీయుత అచ్యుత మీనన్, కలెక్టరు మాట్లాడుచు, ఈ సమావేశము ఈ దినమునకు వాయిదా వేయబడుటకు కారణమేమో చెప్పుచు వైశ్య ప్రముఖులలో నొకరగు శ్రీయుత తూనుగుంట్ల నాగరత్నంగారు హఠాత్తుగా మరణించినందున వారి అకాలమరణమునకు కలెక్టరుగారు తమ హృదయపూర్వక సంతాపమును వెలిబుచ్చిరి.

ఈ సమావేశము ఎందుకు యిచ్చుటయేర్పడినదో ఆ విషయమును గూర్చి చెప్పుచు, ఈ సమయములో శాంతిపరిస్థితులు యేర్పడునట్లు చేయుటకు తగిన చర్యలు అందరును తీసుకోవాలనియు, ధరలు హెచ్చినందువలన, సామాన్య కూలిప్రజలలో ఆందోళన హెచ్చుగా నున్నదనియు, వారిని సంతృప్తిపరచిన కాని, శాంతి చేకూరదనియు నుడివిరి. గనుక మొట్టమొదట బీదజనులకై ఒక డిపో స్థాపించి అందుకు తగిన ఆహార పదార్థములను చౌకధరలలో అమ్మవలెనని కోరిరి. దీనికొరకై రూ 20,000/- చందాలను వసూలుచేయవలెననియు, వర్తకులు సంకుచితభావముతో గాకుండ, విశాలహృదయముతో బీదల కష్టములను గుర్తెరుంగవలెనని సెలవిచ్చిరి. ఇంతవరకు యితర ప్రదేశములలో వలె అశాంతి పరిస్థితు లేర్పడకుండుట మిక్కిలి అదృష్టమనియు, గనుక ముందు రాబోవు పరిస్థితుల నిష్పక్షపాతముగ నుంచి తగిన చర్యలు అవలంబించవలెననియు చెప్పిరి.

తమ తుది ఉపన్యాసములో వర్తకులు తమతో యీ విషయములో సహకారము చేసినయెడల తాము వారితో సహకారము చేసెదమని వాగ్దానముచేసిరి.

శ్రీ బాలయ్యశ్రేష్ఠిగారు

శ్రీయుత రాబి బి తెల్లాకుల జాలయ్యశ్రేష్ఠిగారు మాట్లాడుచు తాముకూడా యీవిషయములో కలెక్టరుగారి అభిప్రాయముతో యేకీభవించుచు, ప్రస్తుతము బీదలకష్టములను నివారించుటకు 'డిపో' స్థాపించవచ్చును. కాని ముఖ్యముగా బియ్యము గుంటూరుజిల్లా నుండి ఎగుమతిగాకుండ చూడవలెనని నుడివిరి. అప్పుడు కాని ఆహారపదార్థములు చౌకగా దొరకవని నుడివిరి. 'డిపో' విషయమునుగూర్చి మాట్లాడుచు వర్తకులే గాక ధనవంతులైన పౌరులుకూడా విరాళము లొసగవలెనని కోరిరి.

కలెక్టరుగారు జవాబుచెప్పుచు ఆహారపదార్థముల ఎగుమతి ఆపువిషయము, తమ చేతిలో లేనిపని అనియు, ఈ విషయము ప్రభుత్వము వారికి తెలియజేసెదమనియు, బహుశః శ్రీయుత ప్రిస్టీగారు గుంటూరుకు విచ్చేసెదరని నుడివిరి. చందాలు అందరును యివ్వవలసినదని కలెక్టరుగారుకూడా చెప్పిరి.

ఉపసంఘము

ఒక ఉపసంఘము ఈ ధరల కంట్రోలు, డిపోవిషయము, దీనికి సంబంధించినవిషయం చర్చించుటకై నియమింపబడెను.

ఈ క్రిందిసభ్యులు ఎన్నుకోబడ్డారు.

1. రా॥ బి॥ జాలయ్య, 2. కేశరాజు హనుమంతరావు, 3. బారు గోవిందరావు, 4. తల్పశాయి, 5. రా॥ బి॥ గుంటూరు సుబ్రహ్మణ్యము 6. రాచపూడి వెంకటసుబ్బరావు, 7. కేకపల్లి భాస్కరరావు, 8. యం. వెంకటప్పయ్యగారలు తదితరులు.

ఈ ఉపసంఘమునకు అధ్యక్షులు రా॥ బి॥ జాలయ్యగారు.

సమావేశమును సమకూర్చువారు: సివిల్ సప్లయ్ డివిజనలు ఆఫీసరు.

తరువాత జిల్లా డెప్యుటి రిజిస్ట్రారు శ్రీయుత నీలకంఠముగారు, గుంటూరు, జిల్లాలో సెంట్రలు కో ఆపరేటివు స్టోరు యేర్పాటు చేయబడినదనియు, సామాన్య జనులకు కావలసిన ముఖ్య సామగ్రిని సరసమైన ధరలకు అమ్ముటకు ప్రయత్నము చేసెదరనియు, ప్రజలు 'షేర్లు' ను విరివిగా కొనవలెనని కోరిరి. శ్రీయుత పి. యేమినన్ (జిల్లా కలెక్టరు), రా॥ బి॥ జాలయ్యగారు అప్పుడే 'షేర్లు' కొని సభ్యులైనారని చెప్పిరి.

ధరల కంట్రోలు సబ్‌కమిటీసమావేశం

గుంటూరు, జులై 14:—

నిన్న సాయంకాలము ధరల కంట్రోలు, ఆహారపదార్థముల సప్లై సబ్‌కమిటీ పురపాలకసంఘపుభవనములో శ్రీయుత తెల్లాకుల జాలయ్యగారి అధ్యక్షతక్రింద సమావేశము జరిగెను. శ్రీ అజీజుసాబు (డిప్యూటీకలెక్టరు) గారు హాజరైరి.

ఈ కమిటీవారు రా॥బి॥ గుంటూరు సుబ్రహ్మణ్యముగారిని కోశాధికారిగ నియమించిరి.

శ్రీయుతులు బారు గోవిందరావు, రా॥ రాచపూడి వెంకటసుబ్బరావుగారిని త్వరలో ప్రభుత్వమునకు ఒక మహజరు తయారు చేసి, రేపల ఆహారపదార్థములలో ముఖ్యమైన బియ్యము గుంటూరుజిల్లానుండి ఎగుమతి చేయకూడదో కారణములను తెల్పుచు తయారు చేయవలె నని కోరిరి.

బీదవారికి బియ్యము రూపాయకు 7 శేర్లు అమ్ముటకు నిశ్చయించిరి. ఒకడిపో 15వ తేదీన తెరవబడును. తరువాత యితర డిపోలు తెరవబడును.

ఈ నిమిత్తము రూ 20,000 వసూలు చేయుటకు కమిటీవారు తగిన యేర్పాట్లు చేయుచున్నారు.

మద్రాసు రేడియో ఆంధ్రులకు ప్రత్యేకించాలి

ఆంధ్రమహాసభ కార్యవర్గం తీర్మానము

నూతన ప్రధానకార్యదర్శి ఎన్నిక

(స్వకీయవిలేఖిని)

గుంటూరు, జూలై 14:—

ఆంధ్రమహాసభ కార్యవర్గ సమావేశము జూలై 12వ తేదీ కన్యకాపరమేశ్వరి క్షేత్రములో శ్రీయుత మారెపల్లి రామచంద్రశాస్త్రిగారి అధ్యక్షతక్రింద జరిగి యీ క్రింది తీర్మానము ఆమోదింపబడెను.

ఆంధ్రమహాసభాధ్యక్షుడు వహించిన విషయం చర్ల సుబ్బకృష్ణరావు (నెల్లూరు) గారి అకాలమరణమునకు, ఆంధ్రులలో ప్రఖ్యాతిగాంచిన మధ్యపరగణాల మాజీగవర్నరు శ్రీయుత ఈడ్పుగంటి రాఘవేంద్రరావుగారి అకాలమరణమునకు ఈ సభ వారు తమ హృదయపూర్వకమైన సంతాపమును వెలిబుచ్చుచు, వారివారి కుటుంబములకు తమ సానుభూతిని తెలుపుచున్నారు.

ప్రధానకార్యదర్శి రాజీనామా

శ్రీయుత సుమ్మిడివల సుబ్బరావు ప్రధాన కార్యదర్శిపదోదాకు యిచ్చిన రాజీనామాను అంగీకరించుచు, వారు యింతవరకు చేసిన అమూల్యసేవను కృతజ్ఞతతో అంగీకరించడమైనది.

శ్రీయుత జి. వి. సుబ్బరావుగారి స్థానమున శ్రీయుత కేసుమళ్ల రామచంద్రరావు, ఎం. ఏ. బి. ఎల్. గారిని ప్రధానకార్యదర్శిగా ఎన్నుకోడమైనది.

స్థాయిసంఘ సమావేశం

పాత స్థాయిసంఘమును జూలై 25 వ తేదీన బరంపురములో సమావేశపరచుటకు తీర్మానించడమైనది.

నూతన స్థాయిసంఘ ఎన్నికల గూర్చియు తిల్లాలలో ఇంతవరకు జరిగినపనిని గమనించిన మీదట ఈనెల 30 వ తేదీ అంత్యమునకు మహాసభ నిర్మాణము పూర్తిఅయిరయలసీమల రాయలసీమలో నూతనస్థాయిసంఘపుభవను జరుపుటకు తీర్మానించడమైనది.

రిజిస్టర్డు మెడికలుప్రాక్టీషనరు పద వ్రయోగం

రిజిస్టర్డు ఇండియను మెడికలు ప్రాక్టీషనరు పదమును తీసివేయు విషయమున మద్రాసు ప్రభుత్వమువారు జేసియ వైద్యులకు వ్యతిరేకముగా చేసిన ప్రకటనను ఈ సభవారు తమ అసమ్మతిని తెల్పుచు, అటుల మార్పుచేయకూడదని ప్రభుత్వమువారిని కోరడమైనది.

సర్ విజయరాగారి రాయలసీమ సంచార

రాయలసీమలో సంచారము చేయుటకు శ్రీ విజయరామరాజుగారు బయలుదేరక పూర్వము, వారి సంచారమునకు తగినయేర్పాట్లు గావించుటకును, ఆయాజిల్లాలో ప్రముఖులను సంప్రతించుటకును, అధ్యక్షులవారి పర్యటనకార్యక్రమమును నిర్ణయించుటకై, శ్రీ పానుగుపాటి వెంకటనాగరత్నమణుగారిని నిర్ణయించడమైనది.

ఆంధ్రమహాసభాధ్యక్షులు రాయలసీమలో పర్యటనసమయమందు ఆంధ్రరాష్ట్రధరలకు అమ్ముటకు ప్రయత్నము చేసెదరనియు, ప్రజలు 'షేర్లు' ను విరివిగా కొనవలెనని కోరిరి. శ్రీయుత పి. యేమినన్ (జిల్లా కలెక్టరు), రా॥ బి॥ జాలయ్యగారు అప్పుడే 'షేర్లు' కొని సభ్యులైనారని చెప్పిరి.

ధరల కంట్రోలు సబ్‌కమిటీసమావేశం

గుంటూరు, జులై 14:—

నిన్న సాయంకాలము ధరల కంట్రోలు, ఆహారపదార్థముల సప్లై సబ్‌కమిటీ పురపాలకసంఘపుభవనములో శ్రీయుత తెల్లాకుల జాలయ్యగారి అధ్యక్షతక్రింద సమావేశము జరిగెను. శ్రీ అజీజుసాబు (డిప్యూటీకలెక్టరు) గారు హాజరైరి.

ఈ కమిటీవారు రా॥బి॥ గుంటూరు సుబ్రహ్మణ్యముగారిని కోశాధికారిగ నియమించిరి.

శ్రీయుతులు బారు గోవిందరావు, రా॥ రాచపూడి వెంకటసుబ్బరావుగారిని త్వరలో ప్రభుత్వమునకు ఒక మహజరు తయారు చేసి, రేపల ఆహారపదార్థములలో ముఖ్యమైన బియ్యము గుంటూరుజిల్లానుండి ఎగుమతి చేయకూడదో కారణములను తెల్పుచు తయారు చేయవలె నని కోరిరి.

బీదవారికి బియ్యము రూపాయకు 7 శేర్లు అమ్ముటకు నిశ్చయించిరి. ఒకడిపో 15వ తేదీన తెరవబడును. తరువాత యితర డిపోలు తెరవబడును.

ఈ నిమిత్తము రూ 20,000 వసూలు చేయుటకు కమిటీవారు తగిన యేర్పాట్లు చేయుచున్నారు.

పాకిస్థాన్ తీర్మానానికి 'స్వస్తి'

(4-వ పేజి తరువాయి)

సి. ఆర్:—అయితే కాశేశ్వరరావుగారిని అధ్యక్షుడిగా పెట్టరా?

(వద్దువద్దు అను కేకలు ఒక్కరు.—మీరేవుండండి.

శ్రీ వి. విశ్వనాథంగారు.—కన్వీనరును ఎన్నుకోవటం తప్పు. లీడరును ఎన్నుకుతీరాలి. నాది మీరు తప్పనిసోస్తే రూలింగ్ ఇవ్వండి.

రాజాజీ:— నేను రూలింగ్ ఇస్తే అంగీకరిస్తారా?

విశ్వనాథంగారు.—ఎన్నిక వాయిదా వెయ్యటం న్యాయమే.

సి. ఆర్.—నేను ఆక్షేపణలు సవ్యంగావని త్రోసివేస్తున్నాను.

సవరణ

శ్రీ కళా వెంకట్రావుగారు అసిస్టెంటు సెక్రటరీబరులు కన్వీనరును ఎన్నుకోవాలి అనే సవరణ తెచ్చేప్పటికి అది యుక్తంగా బలపరుపబడింది. పొక్కలింగంగారు దాన్ని అంగీకరించారు.

శ్రీ విశ్వనాథంగారు:—పటేలుగారు ఇచ్చిన తంతి ఇక్కడ పరిస్థితులు తెలిసి ఇచ్చిందిగారు. ఇక్కడ మనుష్యులు వచ్చిపోలేదు. ఇతరరాష్ట్రాలలో పార్టీలు సాగుతూన్నప్పుడు ఇక్కడ ఏం అంతరాయం వచ్చింది. లీడరుపోతే లీడరుగా ఎన్నుకోతగ్గ సమర్థులు లేరనా నాయకుని ఎన్నిక ఆపటం? పార్టీలీడరు ఎన్నిక జరిపి తీరాలి, అని తీర్మానం ప్రతిఘటించారు.

సి. ఆర్.:—పటేల్ గారి పనులను నేను ఆక్షేపించినా ఆయన ఇక్కడలేడు. కాబట్టి ఆయన తంతిని నేను సమర్థించాలని ఉంది. అంతా అసమర్థులవటం వల్ల ఎన్నికలేదా అని మీరు వ్యాఖ్యానం చెయ్యటం యుక్తంగాదు. పార్టీముందు సాగేపరిస్థితులు కనిపించక పోవటంవల్ల కన్వీనరును ఎన్నుకోమని పటేల్ సంకల్పం.

గోవిందదాసారిగారు:—(Tension) కలవర కారణమని పటేలుగారన్నారే. దేశంలోనా, పార్టీలోనా ఆయన ఉద్దేశ్యం. (నవ్వు).

రాజాజీ:—దేశంలోవలే.

శ్రీ కరంత్ గారు కన్వీనరు ప్రతిపాదనను ఎదిర్చారు:— శ్రీ కె. వి. రామస్వామి, తెన్నేటి విశ్వనాథం, మొదలైనవారలు తీర్మానాన్ని ఎదిర్చారు. ఎన్నికపై కన్వీనరును ఉంచాలనే ప్రతిపాదనకు సభవారు అధికసంఖ్యాకులు ఆమోదించారు.

కన్వీనరుగ భక్తవత్సలంగారిపేరు కళా వెంకట్రావుగారు సూచించేప్పటికి కల్లూరి చంద్రమౌళిగారు బలపరిచారు.

బి. రామకృష్ణంరాజుగారిపేరు కె. వరదాచారిగారు, బొపినీడుగారిపేరు పొక్కలింగంగారు సూచించారు; గాని జరిగినపుడు ఉపసంహరించుకున్నారు.

హర్షధ్వానాలమధ్య ఏకగ్రీవంగా భక్తవత్సలం (మాణికొండ మెంబరీ కార్యదర్శి) కన్వీనరుగ ఎన్నుకోబడ్డట్టు ప్రకటింపబడ్డారు.

స్పీకరు సాంబమూర్తి రాజీనామా

తరువాత రాజగోపాలాచారి స్పీకరు బులుసు సాంబమూర్తిగారు తన స్పీకరు పదవికి, అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా యిస్తూ పంపిన లేఖను చదువుతూ మే 28వ తేదీన, జూన్ 18వ తేదీన ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘంవారు గావించిన తీర్మానాలపై అఖిలభారతకాంగ్రెసుసంఘం వారు జోక్యము కలిగించుకొనమని తాము కోరినా నిరాకరించినందువల్ల తాము రాజీనామానిస్తున్నట్లు సభవారికి తెలుపవలసినదని కోరారన్నారు.

వారినోబాటు డా॥రాజన్, ఎస్. రామనాథన్, ఏ. సుబ్రహ్మణ్యం (సేలం), సి. టి. వెంకటాచారి, పి. ఆర్. శేషాద్రి, ఆర్. యస్. వెంట్రామయ్యర్ గారలు కూడా తమ అసెంబ్లీ సభ్యత్వాలకు రాజీనామానిచ్చినట్లు రాజాజీ ప్రకటించారు.

పాకిస్థాను తీర్మానం రద్దు

అంతటితో మాధవ మీనన్ గారిని సభవారు అధ్యక్షస్థానంలో కూర్చోపెట్టారు.

శ్రీ సి. ఎన్. ముత్తురంగ మొదల్యారు గారిక్రిందితీర్మానాలు ప్రతిపాదించారు.

"ఏప్రిల్ 28 వ తేదీన ఈసభ గావించిన తీర్మానాన్ని రద్దుచేస్తూ, అ. భా. కాంగ్రెసు సంఘంవారి తీర్మానాలను ఆమోదిస్తూ, భారతకాంగ్రెసు కార్యసంఘంవారు చెప్పినట్లు ప్రజలు నడచుకోవలసిందిగ సభవారు కోరుకున్నారు."

"కాంగ్రెసు నిర్ణయాలకు వ్యతిరేకంగా కొందరు చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ అట్టి ప్రచారంలో సభ్యులు పాల్గొనరాదని హెచ్చరిస్తూ ఎన్నికల ముందువారు గావించిన ప్రమాణాలను జ్ఞప్తికి తెచ్చుకోవలసిందిగా కోరుతూ, కాంగ్రెసు సంస్థల నిర్ణయాల కనుకట్టువడి ఉండవలసిందిగా కోరుకున్నారు".

శ్రీ కళా వెంకట్రావుగారు తీర్మానాలను బలపరచారు.

శ్రీ కాశేశ్వరరావుగారు మొదటి ఆఖరు భాగాలను ఆక్షేపిస్తూ వెనుకటి తీర్మానాలను అ. భా. కాం. సంఘ తీర్మానాల అనంతరం రద్దుచెయ్యవలసిన అవసరంలేదనీ, ప్రచారం చేసే బాళ్ల సంగతి కాంగ్రెసు సంస్థలు చూసుకుంటారనీ అన్నారు.

సదరు తీర్మానానికి వ్యతిరేకంగా మాట్లాడితే తనపై శిక్షణ చర్య వైకొంటారా అని పటేల్ మొదల్యారు అడుగగా అధ్యక్షులు అది కాంగ్రెసుసంఘాలపని అన్నారు.

సవరణలు

ఎస్. ఎస్. వరదాచారిగారు వర్ధాలో అ. భా. కాం. సంఘంవారు క్రొత్తగా ఆమోదించిన తీర్మానాలను ముందువారియ్యబోయే ఆజ్ఞల ప్రకారం నడచుకోవాలనే సవరణ తెచ్చారు.

ఇది ప్రత్యేక తీర్మానంగా తెమ్మని అధ్యక్షులన్నారు.

వి. యం. రామస్వామి మొదలియారు ఇంకొక సవరణ తెచ్చారు.

పి. నటేశమొదల్యారు కాంగ్రెసు లీను పరిష్కారం సందర్భంలో అల్లాబాదు సమావేశంలో తెచ్చిన తీర్మానాన్ని గమనించాలనే సవరణ తెచ్చారు.

కణ్ణన్ గారు— 'ఆమోదనబరులు ఆహ్వానిస్తున్నారు, అనే సవరణ తేవాలన్నారు.

కె. భాష్యంగారు తీర్మానాన్ని బలపరిచారు.

కె. వరదాచారి, ఎల్. కృష్ణస్వామి భారతి, ఎ. సుబ్రహ్మణ్యం, కాట్రగడ్డ నారాయణరావు, వి. ఐ. ముత్తుస్వామిపిళ్ళైగారలు తీర్మానాన్ని ఎదిర్చారు.

ఎన్. అణ్ణామలైపిళ్ళై, ఎన్. జి. రంగస్వామి, గద్దె రంగయ్యనాయుడు మొదలైనవారు తీర్మానాలకు అనుకూలముగా మాట్లాడారు.

రాజాజీకోర్కె

చర్చకు ప్రతిపాదకులు సమాధానమిచ్చేముందర రాజాజీ ఒకసారి మాట్లాడ్డానికి అధ్యక్షులు అవకాశం ఇచ్చారు. రాజాజీగత తీర్మానాలను రద్దుచెయ్యటం పని లేదంటూ ఈతీర్మానాలు ఆమోదిస్తే సభ్యులు క్రొత్తగ కోరి కాళ్లకు చేతులకు సంకెళ్లు తగిలించుకున్నట్లని హెచ్చరించారు. సభ్యులు ప్రమాణాలు గొన్నప్పుడు శాసన సభలో స్వయపాలనకు సంబంధించినంతవరకే కాంగ్రెసు ఆజ్ఞల శిరసా వహిస్తామన్నారు గాని కాంగ్రెసు ఏ విషయంలో ఏం చెప్పినా దాసుళ్లమంటామని కాదన్నారు. ఇల్లా సభ్యుల స్వాతంత్ర్యంతో బయటిసంస్థలు జోక్యం కలిగించుకోవటం ఏపార్లమెంటరీ సిద్ధాంతంలో చూడలేదనీ ఇదిచాలా అపురూపంగా ఉన్నదన్నారు. పార్లమెంటరీ సిద్ధాంతాన్ని ఇల్లాచేస్తే అవమానపరచినట్లన్నారు. కాంగ్రెసువాది, శాసనసభ్యుడి విధులవ్యత్యాసం గుర్తించాలనీ తమ అభిప్రాయాన్ని మార్చుకున్నామని పటేల్‌కు తెప్పదలచుకోవటానికి ఇదిమార్గంకాదన్నారు. కావలిస్తే సభ్యులు లేమ పాయలో పడిపోతామనీ, తప్పు చేశామనీ తీర్మానం పెట్టుకోమన్నారు. అంతేగాని మొదల్యారుగారి తీర్మానాలు ఆమోదించవద్దన్నారు.

మొదల్యారుగారి సమాధానం

ముత్తురంగ మొదల్యారుగారు చర్చకు సమాధాన మిస్తూ, సభ్యులు వైకొన్న ప్రమాణానికి రాజాజీ ఇష్టపడు విసనీతాధ్యాన్ని ఆపాదిస్తున్నారనీ, ఈతీర్మానాలు అసెంబ్లీ మెంబర్లకు సంబంధించినవి గావని రాజాజీ నిజంగానమ్మితే ఆ కాంగ్రెసు సంఘాలలోనే ఈ పాకిస్థాన్ తీర్మానం లేక ఇక్కడెందుకు తెచ్చారని గట్టిగా అడిగారు. ఒకసారి ఒకవిషయంలో జోక్యం పన్నప్పుడు రెండోసారి దానిమీద మాటలాడకూడదని హెచ్చరించారన్నారు.

అధ్యక్షులు:—సభ్యులు వైకొన్న ప్రమాణం కాంగ్రెసు నిర్ణయాలన్నీ పాటించాలనే ఉందన్నారు.

సవరణలన్నీ ఓడిపోయాయి. విడివిడిగ అనలుతీర్మానం రెండుభాగాలు వేటు కు పెట్టగా 64 గురు అనుకూలంగానూ, 19 గురు వ్యతిరేకంగానూ రెండోదానికి 50 మంది అనుకూలంగానూ 27 గురు వ్యతిరేకంగానూ ఓటు చేశారు

పార్టీ సభావిశేషాలు

నిన్నటి సభావిశేషాలేమంటే- రాజగోపాలాచారిగారు మాట్లాడుతూంటే అనుక్షణం సభ్యులు అడ్డంకులు వేస్తూనే ఉన్నారు. పార్లమెంటరీ కార్యదర్శిపదవికి రాజీనామా నిచ్చిన కరంత్ గారు రాజాజీపై కత్తులు దూశారు. విశ్వనాథం, గిరిగారలు, పటేల్ గారి తంతి అక్రమమనీ, పరిస్థితులు తెలిసి చేసిందిగాదని, ఎవరో పురికొల్పారనీ పార్టీలీడరుఎన్నిక జరగవలసింపే గాని వాయిదా చేసినాబాలని ఖండితంగా వాక్కొన్నారు. రామలింగారెడ్డియార్ గారు రాజాజీ కాంగ్రెసు ధిక్కరణకు రవరవలాడారు. రాజాజీ శిష్యులు సభ్యుల స్వాతంత్ర్యాన్ని కాంగ్రెసుసంఘాలు అరికడుతున్నాయని నిప్పులుగ్రక్కారు. ప్రకాశంగారు ఒక్కదఫా తప్పు మానంగా కూర్చున్నారు. కళా వెంకట్రావుగారు కార్యభారాన్ని భుజాన్నిబాల్చి బకమత్యంతో రాజాజీ ఉద్యమాన్ని ఖండించటానికి అల్లాబాద్ తీర్మానాలను ఆమోదింపజేయటానికి గట్టికృషిచేసి అంధ్రతమిళ కేరళ విధేయులు కనిపించకుండా కృషిచేసి సఫలులయ్యారు. స్పీకరు సాంబమూర్తిగారు సభలోలేనిలోటు కనిపించింది. మాజీమంత్రులు, మాజీ పార్లమెంటరీ కార్యదర్శులు, సభ్యులు చాలామంది వచ్చారు. ప్రేక్షకులు చాలామంది వచ్చారు.

ఆకసము ఆక్రమించి గెల్పొందుడు!

గవర్నరు యుద్ధనిధికి చందా నొసంగి విమానములను అధికముగా చేర్పించుడు!

యుద్ధపు పూర్వధరలే ఉంచబడినవి.

Glaxo

గ్లాక్సోయందు రికెట్సునుంది శిశువులకు మాను విటమిన్ 'డి' కలుపబడినది:

Glaxo

గ్లాక్సోయందు పాలకుతోడుము రాకుండ శిశువులకు అధికముగా లోపముగలదు:

తమరు పరాకు చిత్తగిస్తున్నారు!

...“సిజర్స్” సిగరెట్లు త్రాగకపోవడం వల్ల, సిగరెట్లు కాల్చటంలో విచక్షణ గలవారందరికి అవి సంవత్సరాల నుండి అత్యంత ప్రియంగా వున్నవి—“సిజర్సు” కాల్చకుండా వుండలేనంత మంది సిగరెట్లని వారికి తెలుసును.

WILLS's SCISSORS CIGARETTES

S.140

"పుంసత్త ఘర్షూరపు పండ్లు" "అమృతతిలా"

ఎండినపచ్చి ఖర్జూరపు పండ్లు మూలికపట్లు సమపాళ్లవి, వీర్యపుటుత్పత్తియు, వీర్యస్కలనము కలిగినవి మే నాలు ౨౪ అద్భుతముగా కలిగించి జీవనరములకు శక్తి యిచ్చును. నీరుతో కూడ యింగిరియును పోపులు నిలిపి స్త్రీపురుషులకు సమానక్రేమ స్త్రీ వశీకరము కలిగించును. మోదమని భావించక యీ కపటిమందుగా వాడి చూడుడు. 22 పండ్లుగల డబ్బా 1 న్ని, అమృతతిలా సీసా 1 న్ని చేర్చి రు. 6-0 0 పోస్టుఖర్చు. ఆ. 10.

రాజవైద్య H. M. కమాలుద్దీన్, కార్వేటినగరం, (చిత్తూరు జిల్లా).

గెల్వుడు మొదటి బహుమతి రు. 10,000

చిక్కులలో నున్న సోదర, సోదరీమణులకు తోడ్పడుడు

అంతేగాక

ఒకటి, రెండు, మూడు, నాల్గు తప్పులు యిత్రీలకు కన్‌సోలేషన్ ప్రైజులు రూ. 10,000

ఈ సంస్థ ప్రభుత్వము, రెడ్‌క్రాస్ సొసైటీ, కాంగ్రెస్ హిందూమహాసభ, ముస్లింలీగు తరఫున పనిజేయును, వాటినుంచి కొంత మంచి నిధులుంది, వారినే సదరు రిలీఫ్ ఫండుకు పంపకము జేయుచును.

అన్ని సరియైనసొల్యూషను 1942 సం। ఆగస్టు 18వ తేదిన ప్రకటింపబడును. అంగ్ల దినపత్రికలన్నియు సదరు సొల్యూషనును ప్రకటింపప్రార్థన.

రక్షణార్థులకు, కాంట్రాక్టులకు సాయము అవసరమైనంత కాలము యీపోటీ సాగి పజుచుండును. కాని యీపోటీలో పాల్గొనా నిమంత్రణ లేనివారు, యీదినున ఆడ్రెసునకు, బహుమతులను, నగదులను పంపవలసినదిగా వినయపూర్వకముగా ప్రార్థించుచుంటిమి.

నేషనల్ కమిటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ రెఫ్యూజీస్, ఇవాక్యూస్, న్యూ ఢిల్లీ.

ఒక అపూర్వమగు పోటీ.

ఈ సదుద్యమమునకు తోడ్పడి, మంచి బహుమతులను పొందుడు.

యిక్కడకు కత్తిరించి గాని లేక తెల్లకాగితముమీద గాని పంపుకొనుడు.

Competition No 102.

ఎంట్రీ ఫారము

పిల్లలకు

ఖాళీలు పూరించు పోటీ.

ఆఖరు తేదీ 15-8-42



పూరించు విధము:

1. అంకెలు, 1,2,3,4,5,6,7,8,9,0
2. ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.
3. ఖాళీగానున్న స్థలమును ఒకసంఖ్యతో నింపవలెను. ఆసంఖ్యకు యిరుప్రక్కల నున్న సంఖ్యలతో కలిపినచో మొత్తముసంఖ్య పది వరకు రావచ్చును, గాని అవచ్చు సంఖ్య సరిసంఖ్యగా మాత్రముండవలెను.

అన్ని సరియైన సొల్యూషనుతో సరిపోవునట్లు సరియైన ఖాళీస్థలములో సరియైన అంకెను వేయగల సామాన్యపుబుద్ధినను మీకు రూ. 10,000/-ల మొదటి బహుమతి సంపాదించును. 1, 2, 3, 4 తప్పుల ఎంట్రీలకు రూ. 10,000/-ల కన్‌సోలేషన్ ప్రైజు యివ్వబడును.

పేపరులతో పూర్తిచేసిన, లేక అసంపూర్తి ఎంట్రీలు ఆమోదింపబడవు. పోయిన, తప్పిపోయిన, లేక ఆలస్యమైన ఎంట్రీలకు యీసంస్థకి బాధ్యతలేదు. గెల్వొందు పోటీదారుడు ఒక్క బహుమతిమాత్రమే పొందును. బహుమతుల మొత్తము దాదాపు వసూళ్ళపై ఆధారపడియుండును. ఈసంస్థ యీవిషయములో ప్రకటించిన నిబంధనలకు పోటీదారుడు కట్టుబడియుండును.

ది నేషనల్ కమిటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ రెఫ్యూజీస్, యివాక్యూస్, న్యూ ఢిల్లీ.

ఈసంస్థ యీసందర్భములో నియమించిన మధ్యవర్తులకు, నిబంధనలకు బద్ధులపై నేను యీ పోటీలో పాల్గొనుచుంటిని. యీసంస్థయొక్క తీర్మానమే న్యాయరీత్యాబద్ధమైనది.

సంతకము _____

పూర్తి చిరునామా _____

ప్రవేశ రుసుము ఒక్క ఎంట్రీకి ఒక్క రూపాయి.

రుసుము యం. ఒ. లేక, పోస్టల్ ఆర్డరు లేక ఆఫీషియల్ రసీదు నెంబరు.....

పాకిస్థాన్ తీర్మానానికి 'స్వస్తి'

అల్లాబాద్ తీర్మానాలకు ఆమోదం - మద్రాసు అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ నిర్ణయం

పార్టీ లీడరు రాజాజీ, స్పీకరు సాంబమూర్తి, రాజన్, రామనాథన్‌లు అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా నిచ్చారు

చెన్నపురి, జూలై 16:—

గత ఏప్రిల్ 23 వ తేదీన గావించిన పాకిస్థాన్ తీర్మానాన్ని రద్దుచేస్తూనూ, అల్లాబాద్ తీర్మానాలను ఆమోదిస్తూనూ శ్రీ ముత్తురంగ మొదల్యారు ప్రవేశపెట్టిన తీర్మానం నిన్న మధ్యాహ్నం త్యాగరాయనగరం హిందీప్రచార సభలో జరిగిన మద్రాసుఅసెంబ్లీ కాంగ్రెస పక్ష సమావేశంలో అత్యధికసంఖ్యాకులచే ఆమోదించబడింది. అల్లాబాద్ తీర్మానాల వ్యతిరేకప్రచారంలో సభ్యులు పాల్గొనకూడ దని ఇంకో తీర్మానాన్నిగూడా సభవారు రంగీకరించారు.

ఆ రెండుగంటలసేపు రాత్రి 7 గంటల వాకా 5 గంటలు ఏకధాటిగా ఫలహారాలకు తీసుకుంటూ ఫలహారాలు చేస్తూకూడా సాగించారు. రెండుగంటలసేపు రాజాజీ తన సభ్యత్వానికి రాజీనామాఇచ్చి, కన్వీనరు ఎన్నిక జరిగేవరకు అధ్యక్షతవహించారు. తీర్మానాల తరువాత వచ్చేప్పటికి మాధవమీనవుగారు అధ్యక్షత వహించారు. ఆంధ్ర, తమిళ, కేరళ, కర్నాటక దేశాలనుంచి 111 గురు సభ్యులు వచ్చారు.



గౌ॥ బులుసుసాంబమూర్తి

రాజీనామా

పార్టీ లీడరుద్వారా గవర్నరుకు పంపారు

చెన్నపురి, జూలై 16:—

గౌ॥ బులుసు సాంబమూర్తిగారు తాను స్పీకరును గాబట్టి తన పై కాష్ట్రీ కాంగ్రెసు సంఘం వారిచ్చిన డిసిప్లినరీ నోటీసులో భారత కాంగ్రెసు సంఘంవారు జోక్యం కలుగజేసుకోలేదని కాంగ్రెసు అధ్యక్షునకు తన రాజీనామా పంపజేశారని మొన్నమా పత్రికలలో ప్రకటించాం.

నిన్న ఉదయం పార్టీలీడరూ రాజాజీ ద్వారా తన అసెంబ్లీ సభ్యత్వానికి స్పీకరు పదవికి రాజీనామానిస్తూ గవర్నరుకు లేఖ పంపారు. ఆయన కోర్కెపై నిన్న పార్టీ సభలో ఆయన రాజీనామాను రాజాజీ ప్రకటించారు.

నిన్న ఆం. రా. కాం. సంఘంవారు ఆయనపై శిక్షణచర్య విషయం చర్చించలేదు. ఇంకోసమావేశం నాటికి వాయిదా వేశారు.

పార్టీ లీడరు రాజాజీ

సంగతేమంటే మొన్న మా పత్రికలో ప్రకటించినట్లు మద్రాసు మెంటరీబోర్డు అధ్యక్షుని హోదాలో ఆయన వ్రాశాడని నేను భావించుకోలేదు. ఇంకేమో పార్టీ మీటింగు పిలిచారా లేదా అనే తంతిఒకటి ఆయనపంపారు. అప్పుడు ఆయనకు సమాధాన మిస్తూ, మీరు బోర్డు అధ్యక్షుని హోదాలో వ్రాశారనుకోలేదు. నాప్రచారం సాగించటానికి లీడరు హోదా నుంచి రాజీనామా నివ్వాలంటే మీరు కాకి చేతనయితే పంపితే నేను సిద్ధంగా ఉన్నాను. అ. భా. కాం. సంఘం కాంగ్రెసు నాతీర్మానాలపై ఒకవిధంగా తీర్మానించాక దాని అధికారంలో ఉన్న పార్టీవారు స్వతంత్రంగ ఓటు చేయటానికి వీలులేదనుకుంటాను. ఐనా మీరు నేను బలవంతంగా ఓట్లు సభ్యులనుంచి లాక్కున్నాననే విసురువిశారు. నేను ఇది సరి అనుకోను. అని ఆయనకు వ్రాశాను నేను తగినంత నోటీసుఇచ్చి ఏప్రిలు 23 వ తేదీకి శాసనసభ్యులనేగాక, అందరుకాంగ్రెసు వారులను, అభిమానులను రమ్మని ఆహ్వానించాను.

శ్రీ. గిరి:— మీరు ఏవిషయం చర్చిస్తారో నోటీసులో తెలుపలేదనేదానికిమాత్రం ఆక్షేపణ.

తమిళనాడు సంఘం జోక్యం

రాజాజీ:— అ. భా. కాం. సంఘంక్రింద కాంగ్రెసుకమిటీలకు పార్టీ దోసిలాగ్గేసంస్థ కాదని నాఅభిప్రాయం. నేను నూత్న కార్యవర్గంకోసం 10 తేదీ ఏర్పాటుచేశా నని వ్రాశాను. ఈ సందర్భంలో తమిళకాంగ్రెసువారు జోక్యం కలిగించుకొనటం అసందర్భం, అయుక్తం, అన్యాయం (కాదు. కాదు అనుకోకండి) నేను తప్పించుకు తిరుగుతున్నానంటే వారంగోజులు పటేలుగారింట్లో నేను గత మాసంలో ఉన్నప్పుడు ఆయన ఒక్కసారైనా నామాట పడేయ్యలేదే. మీకు లీడరులో విశ్వాసంలేకపోతే తెలుపుకొనవచ్చు. అయితే ఉద్యోగకాలం దాటిపోయి, ఏఇతర మార్గాన ఆ పదవినుండి తొలగించలేమని తోచినపుడే ఈ విశ్వాసరాహిత్య తీర్మానం తేవడం ఎక్కడైనా కర్దు. నేను పోతానంటూంటే ఆ పదవికి ప్రాకులాడుతున్న వాడినా నామీద ఇల్లాంటిది తేవడం భావ్యంకాదు. మీరు చెయ్యదలచుకుంటే నేను తప్పుకున్నాక నాకా క్షేపణ లేదు. శిక్షణచర్యలవల్ల మద్రాసు విడిపోతుందని నేనంటే, మద్రాసుకోటలో నేను పాగా వెయ్యదలచుకున్నానని ఇంకా ఇవాళకూడా ఒకపత్రిక వ్రాయటం శోచనీయం. ఇదెల్లా ఉంటే 'కంజి వరదప్ప' అంటే 'ఎంగె వరదప్పా' అన్నట్లుంది. (నవ్వు) కంచి వరదప్ప నొకడు స్మరిస్తూంటే గంజివస్తోందని ఏడి, ఏడి అని ఇంకోడు అనుకున్నట్లుంది. 130 రానివాళ్లుంటే నేను వాళ్లి అభిప్రాయానికి వ్రాస్తే 29 మంది సమాధానం వ్రాశారు.

ఒకరు:—అందు మీకనుకూలు రెందరు?

రాజాజీ.— అనుకూలురు ప్రతికూలురసంఖ్య 29. ఆసంఖ్య మీకుచెప్పినా. ఆ సమావేశానికి మీకు మెజారిటీలేదు. కాంగ్రెసు అధ్యక్షుడు మొదలైనవారు దీన్ని ఖండించబంలోనే నాకు అనుకూలంగా ఓటుచేసిన వాళ్లుకూడా అటు తిరిగిపోయారు. ఇదికాంగ్రెసు అధికారం. పోతూఉన్ననాకు ద్రోహచింతనాపాదించటం మీకు భావ్యం కాదనుకుంటాను.

రాజీనామా ప్రకటన

ఇంతకు ఒక్క ముక్కచెప్పి ముగిస్తాను. తమిళ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు నాకిచ్చిన నోటీసు ఫలితంగా నేను నా అసెంబ్లీ సభ్యత్వానికి, రాజీనామా నియ్యదలచుకున్నాను.

కరంత్—ఇప్పుడేనా నాయకత్వంకూడా?

రాజాజీ—మీరు టపాకైంలోపల పోనిస్తే ఇవాళే లేకపోతే రేపు (నవ్వు) నా అసెంబ్లీ సభ్యత్వంతోపాటు నా లీడరుపదవిగూడా పోయినట్లే.

కరంత్ గారు—మీ కాంగ్రెసుసభ్యత్వం మాట.

రాజాజీ—అది మీ పార్టీకి సంబంధించిన మాట కాదు. (నవ్వు.)

తమిళ కాంగ్రెసు కార్యసంఘంవారు సభ్యులు తమతాఖీదుప్రకారం ఓటు చెయ్యాల్సిందని చెప్పినమాటను రాజాజీ విమర్శించేప్పటికి రామలింగ చెట్టియార్, హాలస్యం, ముత్తురంగ మొదల్యారుగారలు ఆక్షేపణ చెప్పారు. అది హితవుగాని ఆజ్ఞ కాదన్నారు.

తమిళ కాంగ్రెసువారి చర్యల ప్రసక్తి పార్టీ ఇతరసభ్యుల కక్కరలేదని కరంత్ గారన్నారు.

తమకూ అజక్, గాంధీగారలు ఉత్తరం వ్రాయటంవల్ల రాజీనామా నిస్తున్నాను అని చెప్పినమాట సత్యమే నని రాజాజీ చెప్పారు. పార్టీ లీడరైన తనకు శిక్షణ చర్యనోటీసును కాంగ్రెసు అధ్యక్షుడుగాని, కార్యదర్శిగాని జారీచేసినప్పుడు రాష్ట్ర కాంగ్రెసుకల్పించుకోవటం తప్పన్నారు.

శిక్షణచర్యమాట పద్ధతిలో అప్రస్తుతమని అది విచారణలోనున్న విషయమని కరంత్ గారన్నారు.

రాజాజీ దానిమాట అట్లేనుండనుంటూ గాంధీగారు అనే గాకుండా కాంగ్రెసుగూడా నాదృక్పథానికి మారటానికిసిద్ధంగా ఉందంటూంటే ఇల్లాంటి నిర్ణయాలు జరుగుతూన్న పుడు మా చెప్పేదాన్ని వినరావంటూన్నపుడు ఆయన చెప్పినట్లా సాధ్యమౌతుందన్నారు.

ముఖ్యవిషయాలు విషయం వచ్చినపుడు సభ్యులు కాంగ్రెసు ఆజ్ఞ మేరకు వర్తించి తీరాలని సత్యమూర్తిగారు నొక్కిచెప్పటానికి సత్యమూర్తిగారు సభ్యుడు గాకు. గావున కూడాకూడదని రాజాజీ అన్నారు.

కన్వీనరు ఎన్నిక

నేను రాజీనామా నిచ్చి ముందర కన్వీనరునుగూర్చి చొక్కలింగంగారి తీర్మానం ఆమోదించబడి కన్వీనరు నియమనుకం అంగ్యూకా తప్పకుంటానని బాబా చెప్పాడు.

ఒకరు:—మీరు ఇంతదాకా మాదాక్షిణ్యం వల్ల లీడరుగా ఉన్నారు. ఇక మీరు ఉండి సభ నడపించటానికి వీలులేదు.

రాజాజీ:—నా రాజీనామా గవర్నరుకు చేరేవరకూ నేను లీడరునే. ఆ మాట మరవకండి. చొక్కలింగంగారి తీర్మానంప్రకారం అసిస్టెంటు సెక్రటరీ కన్వీనరుగా వుండాలి. దీనికేమంటారు.

శ్రీ వి. వి. గిరి:—లీడరుకు ఎన్నికజరిగి తీరాలి మన పార్టీ కాన్‌స్టిట్యూషను మార్చకుండా కన్వీనరును ఎంచుకోవటానికి వీలు లేదు.

రాజాజీ:—కన్వీనరు నియామకానికి కాన్‌స్టిట్యూషన్ అడ్డురాదు.

ఒంతిలో పటేల్ గారు లీడరుఎన్నిక ఆపవలసిందిగ వచ్చిన తర్వాత మనుగుకాంగ్రెసుసంఘాలవారు బయటపెట్టారు. రాజాజీ దానిని చదివారు.

శ్రీ వి. వి. గిరి:—సర్దార్‌కు మన కాన్‌స్టిట్యూషను తెలియకపోవచ్చు. ఆయన తంతిచ్చే గౌరవాన్ని ఇస్తూ లీడరుఎన్నికకు ఈ సభను వాయిదా వేద్దాం?

కరంత్ గారు:—మళ్ళీ ఎన్నికలు జరిగేదాకా డెప్యూటీలీడరే లీడరుగా ఉండచ్చు.

కె. భాష్యం:—గడువు ఐపోతే అందరు కార్యవర్గకాలం పూర్తి అయినట్లే.

శ్రీ గిరి:—మనయాల్సు అక్కడఉండగా దాటిపోవటానికి వీలులేదు

సి. ఆర్:—కన్వీనరును ఏర్పాటుచేసుకుంటే లీడరుఎన్నిక వాయిదా వేసినట్లే.

శ్రీ వి. వి. గిరి:—పటేల్ గారియిష్టంలో ఏ పదవి కొంగు పలికించిఉండాలి. లేకపోతే ఆయన ఎన్నికకు అడ్డుపడ్డారని కాదనిపించినట్లు కనిపించగలదు.

వి. సం. రామదాస్వామి మేనేజ్యాయు:—నా. వి. రాజీనామా నిచ్చిన తరువాత రాజీనామా గవర్నరుకు చేరవరకూ తమ ఆధ్యక్షత్వం వున్నదనీ అంతవరకూ తాను అధ్యక్షుడుగా వుంటానన్నారు, లీడరు గా గాదు.

ప్రకాశం గారు:—మీరు రాజీనామా నిచ్చాక అధ్యక్షుడిగ వుండి తర్కిన తదంగం నడపటం భావ్యం కాదు. మేము ఇంకొక చైయిర్మెనును నియమించుకోవాలి.

కల్లూరి సుబ్బారావుగారు:— ఆయన ఇంకా సభ్యుడే.

(3-వ పేజి చూడుడు)

బహిష్టు, గర్భము ఏ కారణముచే నైనను 4, 5, మాసములుగా నిలిచిపోయినను "రుతు ప్రవర్తిని", గర్భస్రావంటు రికిష్టర్డు, నివారించును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0.

సంతాన నిరోధము "పర్యతి" గర్భస్రావంటు రికిష్టర్డు గౌర్యమునకారు. ఆరోగ్యమును, దీర్ఘకాల ప్రసవమును కలిగించును. శాశ్వతముగా నుండుటకు రు. 3/- తాత్కాలికము రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయబడును.

KAVIRAJ R. CHAKRAVARTHY, 24, Debendra Ghosh Road(A,P,M.)Calcutta. Phone South 308.

FREE

RADIUM CHEMICAL GOLD

Wanted Agents every where. Particulars Free.

Persons willing to have a Sample Set containing 6 Tolas R C gold 2 Earings, 2, Bangles 2, Rings must send -|9|- Stamp or M. O. in advance for Packing & Postage

ALLIED TRADERS P.B.N°-261 LAHORE



ఒక చలనచిత్రపు రికార్డు 5 అణాలు

చలనచిత్రములే దృశ్యపు యావత్తు విషయములకు విశదపరచును. మీ వద్ద ఒక "సినికోడక్" లేకపోయిన, కొనుటకు యోగ్యత లేకున్న, ఇతరులనుండి బ్రతిమాలి తీసుకొనుడు. ఇప్పుడు మీరు తీసిన చిత్రములు యుద్ధానంతరము అమూల్యములగును. ఖర్చు ఎంతకు ననుకొన్నారు? రూ. 8/8 వెల చేయు ఒక "సినికోడక్" 8 ఫిల్ము మీద 20 నుండి 30 చిత్రములను తీయగలరు. అప్పటికి ఒక చిత్రమునకు 5 అణాలు లెక్కపడును. "కోడక్రోమ్" మీద సహజ రంగుల చిత్రములు వచ్చును. అప్పుడు ఒక చిత్రమునకు 8 అణాలగును.



"సినికోడక్" 8 ఫిల్ము చుట్టలుగాను
మ్యాగజైన్ మోడల్‌లోను కొనుడు.
"పాన్‌క్రాస్యాటిక్" చుట్టలుగా మార్చగలవి కొనుడు.
సూపర్-X "పాన్" మూడు కాంతులు వేగకుండుటకు.
నలుపు, తెలుపు రంగుల చిత్రములకు.
"కోడక్రోమ్" పగటిపూటల చిత్రములకు.
"ఎ" టైప్ దీపపు వెలుగుల చిత్రములకు.
16 మిల్లీమీటర్ల "సినికోడక్" 8 ఫిల్ము
సాధారణము, మ్యాగజైన్ మోడల్‌లోను లభించును.
ఇవి 3 రకముల తాత్పర్యములో కొనుడు.
సూపర్-X మరియు సూపర్-XX "పాన్" తెలుపు, నలుపు చిత్రములకు. తెంపింపబడిన ఎక్కువ వేగములగల "కోడక్రోమ్" పగటిపూటల చిత్రములకు. "ఎ" టైపు, దీపపు వెలుగుల చిత్రములకు.
హిందూదేశములో ప్రొసెసింగ్ చేసి పంపుటకు తయారుగా పంపులను అన్ని ఖర్చులుకూడా అన్నివిధముల సినికోడక్ 8 ఫిల్ము బరీలో ఇమిడియున్నది.

కోడక్ లిమిటెడ్. (ఇండియనదేశపు స్థలము) బొంబాయి-కలకత్తా-లాహోర్-మద్రాసు.





Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.